13034

ఆర్యులారా,

మ॥ పసలే దించుకయైన నేచదువులన్ బై పూతలే కానినా
కు సదా కబ్బము వ్రాయు నేరుపిటులన్ గోరాడ శ్రీరామచం
ద్ర సుధీచంద్రుని శిష్యుఁడన్ గనుకఁ జెందంగల్గెఁబో యింగు విం
పెనఁగంగట్టిన గుడ్డరిత్తదగునా యేనింతకున్ ధన్యుఁడన్।

క। కోరాడాన్వయ చంద్రుని
ధారాళ మహాకవిత్వ ధారాకుశలున్
ధీరుని మద్విద్యాగురు
సారజ్ఞుని రామచంద్ర శాస్త్రిని దలతున్॥

వారణాశి రామమూర్తి.

శ్రీరస్తు—శుభమస్తు.

శ్రీ కృష్ణ కీర్తన శతకము.

కం॥ శ్రీవేణుగానలోలా । నీవేనాదైవమంచు నెరనమ్మియునే
భావజజనకానిపద । సేవనుగనుమిష్టబూని చేయుదుకృష్ణా॥

శా॥ నానాకష్టములం గృశించితినినే నాభాగ్యమెట్లున్నదో
యోనాకాధిపవంద్యపాదకమలా యోకృష్ణ దేవాహరీ।
నేనీవాడను నాదుకోర్కెలియు వే నీవేగదా నాకు ది
క్కో నందాత్మజ వేడెదన్ సతత మేనోనాధ రక్షింపవే॥

శా॥ దేవా నేగనుజిక్కులం బడుటచే దిక్కెవ్వరున్నీకంటె న
న్నావంజాలెడువారు లేరనుచు నీకారుణ్యమే కోరి నీ
సేవం జేయుచు గాలముం గడుపుదుం శ్రీకృష్ణ కాపాడవే
నీవాడన్నిగమాంత వేద్య యభవా నిర్భాగ్యుడం దీనుడన్॥

శా॥ సంసారార్ణవమగ్నుడం ఋణములం సంకోచితాత్ముండ ద
ద్ధింసాటోపముదుర్భరంబగుటచే నిక్కట్లపాలైతినో
కంసారీ నినునమ్మి వేడెద గదే కాపాడ నేదైన్యవి
ధ్వంసా నీపదసేవ నేనిరతసద్భక్తిం దగం జేయుదున్॥

శా॥ ఆయుర్దాయము నాకుగుప్తముగదా యంభోజగర్భార్చితా
నాయందుం దయరాదుగా గిరిధరా నాబిడ్డలేమాదురో
మాయామానుషవిగ్రహా గుణమణీ మన్నించి నాతప్పులం
వేయేలా కడతేరుసాధనము నీవేచూపినన్గావవే॥

శా॥ పాపాత్ముండను పాపకర్ముడను నేబాధోధిశాయీహరీ
నీపాదాబ్జమె నమ్మి నే సతతముఁ నిన్నే భజింతుంగదా
నాపాపంబది యేమొకో యెరుగనే నాపై దయంజూపవే
రావేలా నను వేగ బ్రోవగదవే రాజీవపత్రేక్షణా॥

శా॥ గోపాలాంగన లెంతపుణ్యలో గదా గోపాలచూడామణీ
నీపై ప్రేమను జూపుమాత్రమున నే నిర్వాణమబ్బెంగదా
నీపుట్రేతగదారకంబనుచు నే నిన్నే సదా గొల్వగా
నాపద్బాంధవ నన్ను బ్రోవ నిసుమంతైనన్ మదిన్ దల్పవే॥

శా॥ ఎంతెంతో సరసత్వముండినను దానెంతో బలాఢ్యుండుగా
నెంతైనన్ గనుపించి నన్నునికి రాదేమైనగానిమ్ముగా
సంతైనన్ ప్రియ లేదు నిశ్చయముగా సాక్షాత్ పరబ్రహ్మమా
కౌంతేయావన నీదు భక్తజన సంస్కారంబు లేకుండినన్॥

కం॥ అనియిటు బరిపరివిధముల। ననుకొనుచుండగను వాడు ననుగన్ సతి
యున్। దనయులు మొదలగు వారలు। విని ముందుల నిద్దరఁగిరి వేడుక మీరన్

చం॥ సనకసనందనాదిముని సన్నుత దివ్యచరిత్ర కృష్ణకీ
ర్తనశతకంబు మేము సతతంబు పఠింప రచించి యుండ టం
చనుచును బెద్దకూతురన నట్టులె తల్లియు గోరవల్లెయం
చని కృతకృత్యలంబడ యనా శతకంబును జేసితిం దగన్॥

కం॥ అందులకృతిపతి యెవరను। సందియమిసుమంత లేక సరభసగతి నా
డెందము మజ్జీవనపతి। యందే నెలకొని యెమిగుల నాహ్లాదముతోన్॥

శా॥ శ్రీరంజిల్లమహోపకారమతిచే జెన్నొందు నేధన్యుడో
యారాజామలరాజు వేంకటనృసింహారాయ భూపుండె నన్
దారక్షించెనుగాన నీశతకమున్ సంతుష్టచిత్తుండనై
యారాజన్యునకంకితం బెలమి నే నానందినై యిచ్చితిన్॥

చం॥ ధనగరిమన్ గుబేరుడు వదాన్యతగర్ణుడు బాహుదర్పమం
దనిలసుతుండు శత్రుబల హార్యధనంజయు డాత్మశుద్ధి నా

దినకర వంశపావనుఁడు దీనదయాపరి భాసియుంచు నీ
జనవరు బెక్కుభంగులను జాల్వఁగఁబుట్టుదు రందఱుఁ భువిన్॥

సీ॥ వీరిపత్నీరత్నమే కేదియడిగిన జాల్వమీఱఁగనిచ్చు సరసమతిని
కనకాదివస్తువాహనములుగోరిన బలుమారులిచ్చు సుభద్రవృత్తి
భూషణాంబరములు బుధజనంబులుగోర చిత్తశుద్ధిగనిచ్చు శీఘ్రముగను
భూదానగోదానపుణ్యదానములన్ని నింపు శ్రేముడినిచ్చుచుండు నెపుడు
నప్పరాయాన్వయపయోబ్ధినవతరించె నార్జవపథానువర్తి మహాగుణాఢ్య
శ్రీమహాలక్ష్మి ధర్మప్రసిద్ధకీర్తి। యార్తజనరక్షణంబున నమితరక్తి॥

కం॥ సాక్షాల్లక్ష్మీవలెన్మరి। పక్షీంద్రతురంగువలెను భార్యాభర్తల్
రక్షింతురాశ్రితావళి। నక్షీణదయాప్రశోభితాత్ములువీరల్॥

ఉ॥ వీరికిఁ గొమార్తెలిర్వురును। విశ్రుతకీర్తి విరాజమానలున్
నీరజవైరిభాఃకటల। నిర్మలహాస విభాసితాస్యలున్
క్షీరసముద్రపుత్రికయు। నీరరుహోద్భవురాణివాణియున్
ధారుణిబుట్టువ్రల్గనిరొ నాఁజెలువారుచు నుండురెంతయున్।

ఉ॥ శ్రీరమణీయవాక్స్ఫురద శేషచమత్కృతి భాసమానుఁడున్
మారసమానరూపుఁడు గుమారుఁడు కొండలరాట్ప్రభుండుబల్
కీరితిమీఱ నర్థులకు "లేద"నకిచ్చు నభీప్సితార్థముల్
వారకనెల్లవారలు "భళారె"యటంచు గడున్నుతింపఁగన్।

గీ॥ హరిపై బద్యములుకొన్ని విమలమతినివ్రాసియొసఁగితిసముఖాన రాణిదిగుల
గ్రాలముద్రాపితమ్ములు గాఁగఁజేయ। బూనినాఁడను వేఱుగ వానినెల్ల।

గీ॥ విజయనగరేశుమాడ్కి నివిమలకీర్తి। శ్రితజనాళినిఁబోషించు చిత్తవృత్తి
దేజరిల్లెడు నీమహాతేజుభూపు। నిష్టసిద్ధునిఁజేయు సర్వేశకృష్ణ॥

జంఝూటి — ఆదితాళము.

1 (నలుగిడరా పాబాల అలుగ కేమంచికేల) అనేమట్టు.

గోపాలబాలకృష్ణ। రాకేలబ్రోవుమయ్యా ।గో।

నాపాలిదైవమీవె। నీపాదపిగోరితిని ।గో॥

ఆనందముద్దుపట్టి। యాశ్రితకల్పవల్లి। నీనామకీర్తనంబు। నిరతంబు సేయుచుందు ।గో।

యశోదచిన్నితనయ। యశేషభూతాధార। విశుద్ధాత్మునన్ను జేయ। వేవేగకరుణింపవే ।గో।

పతితపావననామ। పాపను జేయనన్ను। శ్రితహితమానై చేపట్టి రక్షింపవే ।గో॥

శరణన్నవారినెల్ల। గరుణించిప్రోచితివి। కరుణాసముద్రుడవు కరుణింపవేలనన్ను ।గో।

సేతురామదాసుడను। జాతాబ్ధిమగ్నుడను। వీతరాగు జేసినన్ను విలసిల్ల జేయరాద ।గో।

హిందుస్థానితోడి-మిశ్రగతి-అటతాళం

(తల్లి గోదాదేవి గైకొని తనరుమంగళహారతి)అనేమట్టు

గోపాలకృష్ణ నాదుజన్మము। పావనం బెటులగునో నీ। పాలబడితిని నీళ్ళముంచుము। పాలముంచుము దేవరా ।గో।

ఎన్నిజన్మములెత్తితినోయిం। కెన్నిజన్మములున్నవో। చిన్నికృష్ణా నన్నునీకడ। జేర్చనీదయ రాదుగ ।గో।

నీదునామస్మరణమెప్పుడు। నేమమేర్పడ జేతునీ। పాదసేవానిరతియే నా। భాగ్యమనితగ జేతుగా ।గో।

పక్షివాహనయీశ్వరప్రీతి। కడునాపై లేదుగ రక్షణముకావలెనుజున్మిరక్షమాం। శరణాగతాం ।గో

సేతురామదాసుడనునను। జేరజీరవదేమయా। రాతిరిపగలనకసతతము। ప్రీతిచేనిను వేడితి ।గో॥

3 తోడి — రూపకతాళము.

(భళిశ్రీ సుదర్శనదాస శిష్యుడు) అనేమట్టు.

ఘోరమేమని వినుతింతును । ఆ శ్రీకృష్ణభగవానుని చరితము॥ ఘో॥

క్రూరకౌరవాంబుజములు। శూరయుద్ధరంగమందు । ఘోరార్జునకరి నేలంగూలునట్లు బరిమార్పగ । జాలునట్లు రథమునడిపె॥ ఘో॥

నిరతహీన దశనున్న నిర్భాగ్యుగు చేలునెన్న। ధరప్రసిద్ధసంపన్నుగ। సరసమతిని సల్పెనుగద । సురపతి యచ్చెరువొందగ॥ ఘో॥

మన్నుదినగ దన్నుదల్లి । మందలింపనోటజూపె । మన్ను లేదనికుక్షిని బ్రహ్మాండపిండమండలంబు । గంపమీర గుంగెలవియు॥ ఘో॥

సేతురామదాసునన్నా । శ్రీకృష్ణస్వామి వి। ఖ్యాతిమీరగావ వేడెద పీతభయాజాతశత్రు। ఘాతకరహితాత్మ జేసి॥ ఘో॥

4 పూర్ణచంద్రిక — ఆదితాళము.

(వాకిలిదియ్యవె వారిజలోచన) అనేమట్టు.

గోపాలకృష్ణ నాపాలిదేవ నీ। పాపికోరతి బాపవిదూర॥ గో॥

భూరిదయానిధే వారిరుహాక్షశౌరి। భువనరక్షక భుజగశయన । వారిజాసనవందిత పాదాబ్జనా । కోరినకోర్కెలు కొనసాగజేయవే॥ గో॥

సామజవరద నా పామరత్వముచే । జాలా యిడుములపాలైతిగదె । నా మొరాలకించి నను బ్రోవవేమిర । నందకుమారక నవనీతచోరా॥ గో॥

సుందరాకార గోవిందజనార్దన । మందరగిరిధర మాంపాహి । బృందారక బృందవందితచరణ నా। యందేలనో నీకెందము రాదే॥ గో॥

సుదర్శనధరగోప । సుదతీమనోహర। యదయతనిటునన్నాదరింపవేర సదయుడవైనను సంరక్షింపుము । సదమలమునిగణసన్నుత తేజ॥ గో॥

సేతురామదాసుడ । శ్రీచిన్నికృష్ణ। చిరకాలము నీశరణము వేడుచు। నాతతభక్తిని । న్ననవరతము నేనాశ్రయించితిని సార్థకమాయెను॥ గో॥

5. ధీరశంకరాభరణము — మిశ్రగతి.

(గిరిజాకవాటము తీయుము) అనేమట్టు.

స్వామి నాపైదయరాదుగ । నేనేమినేరము జేసినానోగ॥ స్వా॥

పతితపావన బిరుదుండియు । నన్ను బావనుజేయ గల్గియుండియు । నతివిముఖమతి నందువేమయ , నాకికగతిహయ దినములె జుమ్మి । కాలముకృష్ణ॥ సా॥

ఎంతనినేవిన్నవింతును । నాపైసుంతైన దయరాదేమందును। గంతు జనకనాతోబంతిమ । యెంతొవింతదోచును నీయుదంతముకృష్ణ॥ సా॥

ఘోరసంసారాంధ కారము । నీ కారుణ్యజ్ఞమిత్రతేజము । పారదో లునుగానన్గైనమా । నీపదభక్తింగాలము గడుపుదుకృష్ణ॥ సా॥

సేతురామనామదాసుడ భవ । త్సేవాదురంధరనిరతుడ । ప్రీతిమీ రగనీదుభజనము । నేజేతుసతతము రక్షింపవేకృష్ణ॥ సా॥

6. కేదార — ఆదితాళము.

(వారిజలోచన మసిరో) అనేమట్టు.

రక్షితభక్తజనబృంద । రక్షాందేహిముకుంద॥ ర॥

అక్షీణకరుణానిధి నా। రక్షణముకేదేగదయ్య । రక్షితనిజజన శిక్షిత దుర్జన । పక్షివాహ ప్రతిపక్షవిదారణ । రక్షితామరేంద్రాదిసురగణ। కుక్షిస్థిత బ్రహ్మాండపాలక॥ ర॥

పరమార్థచింతనము నేను , నిరతము జేయంగాగల్గ । స్థిరమతియుతు గాగరుణం జేయవె । పరమపురుష నీచరణధ్యానము । పరమానందము సంగ జేయుదును ।మురారినారదాది మునివంద్య॥ ర॥

విజయుతపాండవసింహ । యజయుతకౌరవద్వీప । నిజముగ పాండవ విజయము నీదవె । నజగరశాయినీ భజనము జేతు నీ । భజనపరాధము గాగైకొనవె। సుజనపోషక సుముఖవిగావె॥ ర॥

సేతురామనామదాసుడ । శ్రీవేణుగోపాల కృష్ణ । భూతలమందున నాతాపత్రియ । రీతినేరపఖ్యాతింజెందరు । ఖ్యాతిమీర నన్గాపాడగదే వీతిహోత్ర సీతకిరణాదినుత॥ ర॥

7. కేదార — మిశ్రగతి

(ఎంతచక్కనివిద్యాలవారు) అనేమట్టు

సకలభూతాంతరాత్మవీవె । సర్వశక్తిసంపన్నుడవీవె । స ।

శుకయోగిప్రకటితచరిత । శూరదానవహననాశ్రీకృష్ణ ॥స॥

కుక్షినిక్షేపదబ్రాపదీయు । రక్షణార్థాలాపములకు । నక్షయంపువలువలొసగి । రక్షించితివివెశ్రీకృష్ణ ॥స॥

పరమపురుషనీపాదసేవ । కరమునిష్ఠాగరిష్ఠుడనై నిరతము సేయంగగల । స్థిరమతినీయగదెశ్రీకృష్ణ ॥స॥

నన్ను సేతురామదాసుడ । మున్ను జేసిన పాపములరీత్య । చిన్నచూపు చూడకుమని । యన్నితమియించిప్రోవు శ్రీకృష్ణ ॥స॥

8 సురట — చతుశ్రగతి — ఏకతాళము

(ఆయశోదభాగ్యమే భాగ్యము) అనేమట్టు

నీపాదసేవయె శ్రేయము । నీ॥

పాపాత్ముడనునను బావనుజేయగనే ప్రాపులేదుగదే శ్రీకృష్ణ ॥నీ॥

యదుకులతిలకయమశిక్షదప్పగ । నేదియుగాపుగదేశ్రీకృష్ణ ॥నీ॥

ఆపన్నివారణమున। కాస్పదంబుగ। నేప్రాపులేదుగదేశ్రీకృష్ణ ॥నీ॥

సేతురామదాసునా । చిత్తశుద్ధిగాగ । నేతెరవువెరవేశ్రీకృష్ణ ॥నీ॥

కళ్యాణి — ఆదితాళము

(నీకరుణగననేరనిపాపిని) అనేమట్టు

నీపదకమలసేవయె కార్యము। పరమపావనముభవభయనాశకము॥నీ॥

సదయుడ సురరిపు మదహర । శ్రీకృష్ణసదాభజన పరప్రమోదానందదాయివి। నీ ।

దేవసదమలస్వభావ । నిష్కల్మషప్రభావ । పరమానందభావ । కలుషమార్గాభావ । సదామహానుభావా నీవాడరనీవెగద నాకుంగతి కావగదె యోదేవ రక్షాందేహి॥ నీ।

స్వామినా మొరవినవేమి, నావల్లనేరమేమి పరుషభావమేమి। సరసము లేదేమి । విరసభావమేమి దయానిధే । యేమని నేవేడుదు ప్రేమెగన రాదాయెగా పాడవె । నీ ।

నాథా పరిపోషితానాథ । రక్షితసురనాథ । శిక్షితాసుర నాథ । శోషితభక్తవేధ । సర్వోత్కృష్ట శ్రీనాథ । సురార్చితసేతురామదాసుడ భూతదయోకోరితి గాపాడవె॥ నీ॥

10 హిందుస్థానితోడి — రూపకతాళం.

బారో బాపురుతాణిగె రుక్మిణి ప్రాణవల్లభ హరిగె (అనేమట్టు.)

స్వామి:నీవేగాదైవము భూమిభారము దీరెగనిజము! స్వా।

దుర్మార్గులగు రాజుల దుష్టాత్ములగు నసురుల నిర్మూలుర జేసి నిత్య ధర్మజయముజూపితికృష్ణ॥ స్వా॥

గోపికాంగనామణుల గోరికూడినట్టులుగా । బాపరిహితులం జేసి పరమపదం బిచ్చితికృష్ణ॥ స్వా॥

వైరియయ్యుశిశుపాలుడ హర్నిరాత్రులు నీధ్యానము నిరతదీక్ష జేసిన కతన నిన్ను జేర్చుకుంటి శ్రీకృష్ణ॥ స్వా॥

సేతురామదాసుడనే। శ్రీగిరక్షణబిరుదనీవె। చేతులెత్తి మొక్కెద రక్షింపబూనవే శ్రీకృష్ణ॥ స్వా॥

11. సావేరి — ఏకతాళము — చతురశ్రగతి.

బారయ్య వెంకటరమణ యేభక్తరానిధి (అనేమట్టు)

రావయ్య గోపాలకృష్ణ రక్షింపుమయ్య దేవ॥ రా ॥

నీవేనాదైవమని, నెరనమ్మి యున్నానయ్య॥ రా॥

అన్యదైవమునే నాశ్రయింపగలేదు। కన్నడచేసినన్ను, జిన్నబుచ్చకుమయ్య॥ రా॥

పరమదయాళుడవయ్య। బరుషభావమేలనయ్య। కరమను రక్తని నీచరణసేవజేయుదు॥ రా॥

భజనపరమూలధనమ। రజనికరబింబానన। నిజభక్త సందోహ నిర్మలానందభావ॥ రా ॥

శ్రితరక్షణాంతరంగ। సేతురామదాసునన్ను। హతకలుషు జేయగాను। హితమతిబూనివేగ॥ రా ॥

12. మేచకల్యాణి — ఆదితాళం.

(మంగళంజయమంగళం మంగళం) అనేమట్టు.

రక్షరక్షమహాత్మ హేకృష్ణ। శరణాగతాంమాం ॥ ర॥

శిక్షితదుర్జనసంఘ । రక్షితసద్బృంద । పక్షిరాడ్వాహనా । పాపములెడ జేయగదవె॥ ర॥

నీదుపదభజనము నే ! నిరతదీక్ష జేయుదు । వాద మేలనయ్య నన్ను । వదలక నిను జేర్చుమయ్య॥ ర॥

పరమపావన । పతితపావన । బిరుదులు నీ వేగద పరమపురుష పద్మనాభ పాతకుడ నా పాలిదైవము॥ ర॥

సేతురామదాసుడను నీ। సేవ నెప్పుడు జేయుదు । బూతన ప్రాణాపహారి పూతాత్మగ నన్ను జేయవే॥ రక్ష॥

13. బేహాగ్—ఆదితాళము.

(తారొ తారొ నిన్న చరణావ అనేమట్టు.)

నన్ను బ్రోవ నీకు భారమ॥ న॥

చిన్నికృష్ణ సన్నుతాంగ॥ న॥

అరుణోదయాత్పూర్వ । మనుదినము నీ నామస్మరణము జేయుదును సరసమతి నివినవా॥ న॥

మాపురేపనక। మాధవ నీదు సేవె ప్రాపని జేతువినవో పవె దేవ॥ న॥

వనరుహ నేత్రిని । న్ననవరతము వేడ। వినివిననట్లుందు। వనువగున॥న॥

సేతురామదాసునాపై । సీతకన్నేలనయ్య । పాతకరహితు జేయ । బ్రాపునీవె కృష్ణ॥ న॥

14. నవరోజ్—ఆదితాళము.

(రామ రామ రఘురామ పరాత్పర)

శ్రీనివాస శ్రితదుష్కృతనాశక , చిన్మయరూప శ్రీకృష్ణ । యనాధరక్షక యార్త జనావన । యమోఘచరితబ్రోవవే॥ శ్రీ॥

రాధామనోహర రమ్యగుణాకర। రాక్షసాంతక రావయ్య। సుధాంధ సంస్తుత। సుగుణాన్వితనా । వ్యధలను దీర్చను గావవె॥ శ్రీ॥

గానలోల కరుణాలవాలయో । కనకాంబరధర గోవింద । సనకాది సన్నుత సాంబార్చితపద । సరసీరుహ రక్షింపవే॥ శ్రీ॥

సేతురామదాసుడ । చిత్తశుద్ధికై చింతిలు చుంటిగదయ్య । యాతత భక్తి నినాలాపించెద । నాదరించి కరుణింపగదే॥ శ్రీ॥

15. ఆభోగిరాగం — ఆదితాళం — మిశ్రగతి.

(అక్కరలేదు ఓయయ్య పాలివ్వన) అనేమట్టు.

నందకుమార సుందరగోపబాల॥ నం॥

వందనమిదెనీకు। నందితసురబృంద॥ నం॥

ఖండితరిపులోక। దండితదైత్యానీక। ముండితశ్మశ్రుశ్వాలక। మండితార్కకదంబక॥ నం॥

పాలితత్రిభువన। పంకేరుహ నయన। నీలకంఠార్చిత। నీరజోపమపాద॥ నం॥

క్షీరసాగరశయన। సేతురామావన। కోరినకోర్కెలీవె। కోమలిసత్యప్రియ॥ నం॥

16. అఠాణ — ఆదితాళం.

(నీమనసు కరుగదేమిసేతుర) అనేమట్టు.

ఓపరమపురుష మహానుభావయోంకారరూప॥ ఓ॥

ప్రాపునీవెనాకనిమొరలిడ। నాపద్బాంధవయాపదదీర్పవు। ఓ।

పాదరాత్మననుబ్రోవగవేడితి। యాదవాబ్ధిచంద్రకృష్ణ। నీదుపాదసేవజేయుచుంటిని। నిర్మలాత్మనీరజనాథ॥ ఓ।

సంతతంబు నీవేదిక్కని మ్రొక్కిన। సుంతయైన దయరాదెదేవ। పంతమేల నాపైనీకో। కంతుజనక కంసనృశంస। ఓ॥

సేతురామదాసుండనునేనీ। చేతంజిక్కితి భూతదయాళో। సీతదృష్టిజూచిబ్రోవుమికి। శ్రీనాథ క్షీరార్ణవశయన॥ ఓ॥

17. నాటకురంజి — రూపకతాళము.

(సతత పతితపావనా) అనేమట్టు

బాలగోపబాలనా। పాలిదైవమామురారి॥ బా॥

వాలాయమునీలీలల। నోలిబాడ నాలింపవు। హేలగానుగోపసతుల జాలగూడి కేళిసల్ప। స్త్రీలోలుడవనబడిన చిద్విలాసమూర్తివిగద॥ బా॥

భక్తబృందవార్ధిచంద్ర। పక్షిరాడురంగమాయను। రక్తిమీరగొల్తునిను। రజనికరబింబానన। శక్తికొలది సేవించెద। శరణంబని నీపాదము

ముక్తిదాతనీవెగద। భక్తపరాయత్తచిత్త। బా।

సుందరాంగనిన్నందరు। నందుగలడిందులేడని। యెందరెన్నోరీతు లముచుకుంద నిన్నందరంద్రు। సుందమతి పలుకులవి। మన్నింపగరాదు జిష్ణు। సందియమాగోవింద, సర్వాంతర్యామివీవె। బా।

సేతురామదాసుడనగ। జేరజీరనొల్లవేమి। చెంత జేర్చిబ్రోవగదె। కంతుజనకకమలనాథ। వింతదోచు నీయుపేక్ష। పంతమసీకు నాతోడ నా। సుంతయైన దయరాదె। యెంతవేడినశ్రీకృష్ణ। బాల॥

18. కల్యాణి—ఝల్పతాళం.

(ఈశ్వరసంకల్ప మెవ్వరెరుంగుదురు) అనేమట్టు.

గోవర్ధనోద్ధర గోపీమనోహర। గోపాలచూడామణి। గో।

నీవంటిదైవంబు నేనెందుగానను। నీవెదిక్కనినాకు నీపాదయుగళం బు భావజ జనకకను। భక్తి సేవింతును। గో।

ఘడియఘడియకు। గడువాసనునే। బడలికనొందక। బాడబవంద్య। యెడతెగకుండగ। నెంతప్రార్థించిన। యెడమియవేమయ। యేమిసేతు కృష్ణ। గో।

సామజవరద। సద్గుణగణధామ। నేను మేర్పడగ। నిన్నుభజియించితి। భామగుండె నా। పాపకర్మఫలమేమొ। కామితార్థమీయవు। కఠిన మిదేమయ। గో।

సేతురాముడ నీ। సేవానిరతుడ। నా తెరగెరిగియునగ రక్షింపవే చేతులెత్తివేడ। జిత్తమీవుగదె। భూతదయాళో। పుణ్యపురుష శ్రీశ। గో।

19. మలయమారుతం—ఏకతాళము.

(అభయమివ్వరా) అనేమట్టు.

చిన్నికృష్ణదేవ। చిన్మయస్వరూప। చి।

పన్నగశాయియో। పక్షిరాడ్వాహన। నన్నుగన్నతండ్రి। నామీద దయరాద। చి।

దేవకీనందన। దివ్యకళాన్విత। భావజజనక పాదసేవకుండ। బావ నుజేయవె పాపాత్మునన్ను। చి॥

కందర్పశతకోటి సుందరాకారమొ। నందుముద్దుపట్టి। నవనీతదధి చోర। మందభాగ్యుడను। మాధవబ్రోవవే॥ చి॥

కనకాంబరధర కౌస్తుభాభరణ। సనకాదిమునిసన్నుత చరితనిన్నే నమ్మితిని నీరజనయన॥ చి॥

శ్రితరక్షణచిత్త సేతురామదాసు। సతతమునిన్నే చాలభజించు। హితమతిబూని। యేలుమొపరంధామ॥ చిన్ని॥

గానమూర్తి—ఆదితాళము.

శ్రితజనకల్పభూజ। శ్రీకృష్ణ శ్రీరుక్మిణీశ శ్రీ॥

సతతభవదంఘ్రిసేవా। రతియుతసేతురామా। శ్రితరక్షణాంచిత। చిత్తముజూపగదవే॥ శ్రి॥

కమలజాజ్ఞంధరః శ్రీ। కమలాక్షునకడకేగి। యమరారులందరుదన్నా క్రమించినభా। రముదీర్పమనివేడ। రక్షింపబుట్టితివి యోకమలనాభ నీవె యా। కమలాక్షుడవుగావె॥ శ్రి॥

శరణాగతత్రాణ బిరుదుగల్గియుసిక। శరణుశరణనినే। నిరతము సేవింప। గరమనురక్తినిన। న్నావబూనకయో పరమాత్మ, పరమింతుపు నాపాపకర్మఫలము॥ శ్రి॥

భజనపరాధముడ నాపాపములుతుమియించి। యజగరశాయి న। న్నాదరింపగదవే। నిజముజెప్పెద వినుము నీదయ లేనిది। త్రిజగన్నుత నాకు దిక్కెవరెదీనుడను॥ శ్రి॥

21. మాంచి-రూపకతాళము.

(తియవేకవాటు) అనేమట్టు,

గోపాలకృష్ణ నా। ప్రాపునీవనినమ్మితి॥ గో॥

రేపుమాపనక నేను నీపాదభజన జేతు। నాపాలిదైవమనన్నాపాడక దలవవుగదే॥ గో॥

నిరతమునీకీర్తనంబు కరమనురక్తించెడుదు। గరుడగమననాపైకింది త్కరుణజూపవుగదే దేవ॥ గో॥

ఎంతవిన్నవించినగాని । సుంతైనయాలింపవు । పంతమేలనాపై నీకు । పద్మనాభ పరమపురుష॥ గో॥

క్షీరార్ణవశయన నీ । సేతురామదాసుడ న। న్నేరీతినిగాపాడెదో నా కీవేగదదిక్కు-కృష్ణ॥ గోపాల॥

22 కాంభోజి — అటతాళము.

(మాధవందగ్నయ) అనేమట్టు.

నీవాడగా బ్రోవవే। యోశ్రీకృష్ణ॥ నీ॥

నీవాడననుచును । నిరతము మొరలిడున। న్గావనొల్లవుగద । కామ జనక । నీవా॥

మాధవగోవింద। మధుసూదనహరి। మాంపాహిమాంపాహి। సాధు జనావన । సద్గుణమణిగణ , బాధితాసురనీ। పాదసేవకుడ॥ నీ॥

వాలాయమునిన్ను వదలకసేవించు । వాడననుదయజూడవు। యేలీల మ్రొక్కిన నెంతవేడుకొనిన నెంతకఠినుడ విసుమంతైన దయరాదు ॥ నీ॥

ఓమహాత్మసేతు । రామదాసుడనే । నోంకారప్రియ శ్రీధర , నీమహా త్మ్యమెన్న నేనెంతవాడను నిగమగోచర నాకీవెగదాదిక్కు ॥ నీ॥

23 యమునాకళ్యాణి-ఆదితాళము.

(వదలనేరనయ్య శ్రీహరిని) అనేమట్టు.

శ్రీశా గోపాలబాలకృష్ణ చిదచిద్విలాస॥ శ్రీ॥

ఆశాపాశ వినాశేచ్ఛంజగ । దీశనీనామంబే స్మరియించెద॥ శ్రీ॥

నెత్తి కిరీటమత్తరిని । నేలంబడదన్న । సత్యభామంబ్రీతిజూచి । నిత్య భజనచే నీపదములునా । నెత్తిమోసినను నెనరునజూడవు॥ శ్రీ॥

మాటిమాటికి నిన్నునాదు । మదినిదలంచి దీర్ఘధ్యాన నిష్ఠంబూని పట్టిదప్పకను భజనజేసిన । న్నేటిచిత్రమిా యేమియుబల్కవు॥ శ్రీ॥

భక్తబాంధవుడను నీపేరు । భంగముగాదె భక్తునన్నువిడనాడ । ముక్తిభాగ్యమిావె మురహరకడునను। రక్తివేడు సేతురామదాసుడను॥ శ్రీ॥

24 పూర్ణచంద్రిక-ఏకతాళం-చతురశ్రగతి.

(పరముజూడ వేవేగ) అనేమట్టు.

గోపాలబాలకృష్ణగోవర్ధనోద్ధర। ఆపదోద్ధారక నాపాలిదైవమిావె॥ గో॥

భవభయనాశక బ్రహ్మాదిసురవంద్య। నవనీత దధిచోర నాపాలి పు
నీవెనుమ్మి॥ గో॥

తాపసశరణ్య కాపురుష విధ్వంస। కాపాడనీవెదిక్కు కంజదళాక్షు
నన్ను॥ గో॥

శ్రితరక్షణైకదీక్షం జెన్నొందు దేవానీవా। శ్రితుసేతురామునన్నుఁ
జేపట్టి రక్షింపవే॥ గోపాల॥

25 నాటకురంజి——రూపకతాళం.

(మంగళం మృగాంకశేఖరునకు) అనేమట్టు.

వందనం భవత్పాదారవిందములకు। కృష్ణ యిందీవరశ్యామ వర్ణసుం
దర మహనీయగాత్రి॥ వం॥

సుందరగోపీ సతీమనోహర దేవ, నందనందనగోవింద। నారదాది
మునివంద్య, డెందములర నీనామము। పొందుగభజియింతు సం క్రం
దననుత దివ్యతేజ। కావవెనన్నలుపాత్ముడ॥ వం॥

శరణాగతరక్షణ బిరుదునీదె కృష్ణ। పరమపావననామ యోపరం
ధామ। పరమపురుష। నిరతిపర్తిదీక్షను నే। నీసేవాకైంకర్యం। బరమర
లేకనుజేయుదు। నాగావనబోవగదే। వం॥

ఇందిరాలంకృత భవ్యవక్షస్థల స్వామి। మందభాగ్యసేతురామునం
దుదయరాదె భక్త। బృందములోవాడెగద। యెందువలన రక్షింపవో
సందియంబులేదు నీ। సంరక్షణమే నమ్మెను॥ వం॥

26. దేవమనోహరి——ఖండగతి——ఏకతాళము.

(సొగసుజూడతరమా) అనేమట్టు.

భజనపరుడనేను నీభజనపరుడనేను। త్రిజగన్నుత శ్రీకృష్ణ॥ భ॥

అజముఖసురబృంద సేవిత। భుజగభూషణ పూజితపద॥ భ॥

సామగానలోల సుత్రామసన్నుతలీల। నీమహాత్మ్యమెన్న నేరు నేరు
తురేపరంధామ॥ భ॥

జాలమేలబ్రోవం గరుణాలవాలదేవ। నీపాలబడితి గోపీలోల పాల
ముంచు నీళ్ళముంచు॥ భ॥

సేతురామదాసుఁడ నీచేతఁజిక్కితినయ్య । నాతాపత్రయము నణచి న
న్నురక్షింపుమయ్య॥ భజన॥

27. కేదారగౌళ — మిశ్రగతి — అటతాళము.

(కరుణాజలధే దాశరథే) అనేమట్టు.

శ్రీవేణుగోపాల చిత్తశుద్ధ్యర్థినై । చిన్మయునిఁ సేవింతునే॥ శ్రీ॥
ఆవేళ యీవేళయను భేదములేక । యనవరతము నిన్నాత్మ నిల్పి
గొల్తు । శ్రీ॥

కలుషచిత్తుఁడను గతినాథుండను । గాపురుషసంగతుఁడ । సత్సంగతి
తలఁపే నెరుంగ మహానుభావ । సలిలింబుగ భవన్నామ । స్మరణమే
తగ దారకంబని జలజనేత్రనేఁడిఁకను । జాలగస్మరియింపుచుంటిని । శ్రీ॥

సనకాదిమునినుత సద్గుణగణయుత । సచ్చిదానందమూర్తి జగన్మో
హన । కనకాంబరాలంకృత । శ్రీనివాస దినదినంబును నీదుకీర్తన మను
వుగనుబతిమాలించి భక్తిని । వినయముగనాతనువునీదగ । వినుతిసేయుచు
బ్రతుకుచుంటిని॥ శ్రీ॥

దేవనీవెనాకుదిక్కు నినమ్మితి । దినుండసేతురాముడ । నన్యదైవము నే
నెల్లనీవాడ । సందియుమేల నీవెనా కభయప్రదానము , నిగమగోచర
చేసినన్నుం గాపకున్నను । నమ్మినీపద కంజములు విడువనుగదయ్య । శ్రీ॥

28 హిందుస్థాని తోడి — ఆదితాళము.

(కరుణతో కృపామతి) అనేమట్టు.

గోపాలకృష్ణబ్రోవవే గోవిందకృష్ణ కావవే॥ గో॥

నీపాలబడితిని దైవము । నీకంటెనాకెవరుదిక్కయ । నీప్రాపుగోరితిని
గదె । నిన్నెనమ్మితి నిజముగ॥ గో॥

అనాథరక్షకశ్రీధర । యార్తరక్షకహరిహరి । నీనామస్మరణము నిర
తము నేజేయుచుంటిని నియతిగ । గో॥

కన్నీరుమున్నీరుగాగను గడగండ్లఁబడుచుంటిని దైవమ నన్ను సేతురా
మదాసుఁడఁ వెన్నుడనీవేగాఁపుము । గో॥

29. హరికాంభోజి — ఆదితాళం,

(రారమూర కోటీసుందర) అనేమట్టు.

బాలగోపాలబ్రోవవే॥ బా॥

లీలామానుషవిగ్రహా॥ బా॥

కాలవైపరీత్యమూయె కష్టసంసారినైతి। జాలదిక్కులంజిక్కితి। స్వామి నన్నుగాపాడవే। బా॥

సామగానలోల యోసచ్చిదానందమూర్తి। వేమారువేడుకొంటి। నామీఁదదయరాదె॥ బా॥

దీనదయాపర భవ దీయసేతురామదాసుడ। దీనుడననురక్షింపవే దివ్యగుణాకరకృష్ణ॥ బాల॥

30 సురటి—ఏకతాళము — చతురశ్రగతి.

ఏమనిపిన్నవింతునే। నామనోవ్యాధి వివరం॥ ఏ॥

భూమిభారము దీర్పంగబుట్టిన। పుణ్యపురుష ఫుల్లాంబుజలోచన॥ ఏ॥

కందర్పుని గన్నతండ్రి। అందమునకుసరిలేదె। సుందరాంగ చులక గజూచిన। సెందుబోదు నవకేదిక్కు॥ ఏ॥

పాలకడలిశయనసీదు పాదపద్మభజనంబున। గాలమంతగడుపుచుం డునేల నీదయరాదేకృష్ణ॥ ఏ॥

సేతురామదాసుడ నాచిక్కులుదీరక చింతిలెదనే। ఖ్యాతినైననన్నడతేర్చిఖ్యాతిజెందుమోదేవ॥ ఏమని॥

31. శంకరాభరణం — అటతాళం.

(ఎంతచక్కని వియ్యాలవారు) అనేమట్టు.

వేణుగానలోల నా। వెతలుదీర్చి కడతేర్పవె॥ వే॥

ప్రాణికోటినావలె నిడుమల। బడినవాడేడులేడు॥ వే॥

సంచితార్థమంతబోయి సర్వశూన్యుడనైతినె। పంచపాండవులవలె వంచనపాలైతినె॥ వే॥

రంగుమీఱనీపదసేవె। రక్షకమనితుదకు జేయుదు। భంగపాటులేక నీ। భక్తిపరుగ జేయగదే॥ వే॥

సేతురామదాసుడ నాతల, వ్రాతయిట్టులాయెను। భూతదయాపర మూర్తి హరి, భూతవ్యథునన్ జేయవె। వే॥

32. సురట — త్రిశ్రగతి — ఏకతాళము.

శక్తి వంచన మేమి లేక నీ। చరణసేవ జేయుదునె॥ శ॥

భక్తపరాయత్త చిత్త। బ్రహ్మాదిదేవవందిత॥ శ॥

ముక్తిమార్గ చిత్తశుద్ధి। మురహర నాకీయవె యూ। సక్తిమీరనిను వేడుదు। సర్వాంతర్యామికృష్ణ। శ॥

కర్మమార్గానుసరణ కార్యమన్న నెరుగ। మర్మమేల నీపదభక్తి। మార్గమే తారకమని॥ శ॥

సేతురామదాసుడ నీ సేవాభ్యాసార్థినే। రాతిరిపగలున్ జేయు సీతి యుతున్ జేయగదే॥ శ॥

33. శంకరాభరణం — రూపకతాళము.

(కల్లలుపల్కేరు పల్కేరు పోపో రేగోపికలార) అనేమట్టు.

దేవకీతనయ దయజూడు మో కృష్ణ। శరణార్థినినే॥ దే॥

తావకంబగుభక్తి పథమును। దప్పక నేనడుచుచుండగ। గావవేకరు ణాలవాల। కఠినచిత్త మేలనయ్యా॥ దే॥

దానవిరసత సూతపుత్ర। ధర్మనిరసిత ధర్మతనయ। నేనునీవాడనన్న। నెనరుగలుగదదేమయ్యా॥ దే॥

అష్టకష్టంబులకులోనై। యంబుజోదరనీదుసేవా। తృష్టివిడువక జేయునా। కష్టములు దప్పింపజూడవు॥ దే॥

సేతురామదాసుడను నీ। సేవాకైంకర్యపరుడ। నా తాపత్రయము దీర్చి। నన్నురక్షింపగదవే॥ దే॥

34. బిలహరి — అటతాళము.

(నీకు నేనన్యుడన నీవునాలోలేవా) అనేమట్టు.

స్వామినాపైదయరా। దేమిసేయువాడనోర కృష్ణయేమనివిన్నవింతు। నేరదిక్కు॥ స్వా॥

పక్షిరాడ్వాహనయే। కక్షణాక్రందనమున। రక్షరక్షయనద్రౌపది।

కతయింపు వలువలిచ్చితి । రక్షణార్థము నిన్ను నేనను , రక్తి సేవించినను నాయెడ గతియేమీ కరుణింపవు । పక్షపాతమదేమయ్యా॥ స్వా॥

అక్షచేలా ద్రుష్టమేమొ । యటులిచ్చియుసుగగాని । నాకాధిపు భాగ్యమిచ్చితి । నానాభంగులుగ । బాకారినుతపదనీ। పదయుగము సతతము తదేకనిష్ఠనే గొల్చిన। నే ఫలము లేదాయె॥ స్వా॥

సేతురామదాసుడ నీ। సేవాకింకరుడను । నాతాపత్రయమణచి । నన్గృతార్థు జేయ రాతిరి పగలు ని రంతరము నిను వేడ నాతల వ్రాలదియేమొ। నా మొరవినవైతివి॥ స్వా॥

35. శంకరాభరణం — రూపక తాళము.

(ధ్యానింతు నిన్నే మనందున) అనేమట్టు.

దేవ వేణుగానలోల, నీవాడనె శ్రీపరంధామ॥ దే॥

భవనాశనకరమగు నీ। భక్తిమార్గమనవరతము । ధ్రువదీక్షాపరుడనుగా నవలంబించి చేయుదునె। కువలయేశ శ్రీనాథ । కోరిన నాకోర్కెలీవె భవదంఘ్రిసేవైక। పరతంత్రమనస్కుడనే॥ దే॥

కరుణారసపరిపూర్ణ। కనకవసనశోభితగాత్ర। హరిహయ పూజిత పాద ।యార్తజనావనశీల। నిరతము నీనామంబె స్మరణమొనే జేయుచుందు కరివరద కావగదె । కష్టపీడిత సంసారినె। దే॥

సేతురామదాసుడనే జేయగలదియేమి లేదు। మాతాపితృలననీవె। నన్నిక రక్షింపవె రాతిరి పగలును నేను।సీతాంక నామమెప్పుడు జేతునైన మాటిక్షంభ। జించుచుందు చిద్విలాస। దేవ॥

36. ధీరశంకరాభరణము — ఏకతాళము.

(జానకీనాయక సత్యప్రదాయక) అనేమట్టు.

బాలగోపాల లీలావతార। బా।

నీలమేఘవర్ణ। నిన్నే గొల్చెద। బా।

ఎన్నోవిధముల నిన్ను సేవించిన। నన్ను రక్షించుట సున్న జేసితివి। బా॥

పాపవిదూర భక్తబాంధవ। శ్రీపతి నన్బ్రోవ జేపట్టవుగదె॥ బా॥

సేతురామావన శ్రీమన్నారాయణ।నాతో బంతమనక రక్షింపవు॥ బా॥

37. శంకరాభరణము—అటతాళము.

(ఏడనున్నాడో భద్రాద్రివాసుడేడ) అనేమట్టు.

రావె శ్రీకృష్ణ । రక్షింపనన్ను॥ రా॥

నీవాడనని నేను నెరనమ్మియున్నాను। భావజజనక నాపాలిదైవమీవె॥ రా

తారకనామంబనినీ పేరుతప్పకతలతును। సారహీనసంసారారణ్యములో దారితెలియకచిక్కుల దవిలిపడితినయ్య॥ రా॥

మేరుసమధీర నేజేసిన। ఘోరపాపముల భారమెక్కువాయె। భరియింపలేనయ్య కారుణ్యనిధినన్ను। గడతేర్పగతినీవె॥ రా॥

శ్రీగార్ధవోయన నీపాదసేవక। సేతురామదాసుడ దూరికృతాపద్దుఃఖునిగనన్ను జేయుభారమునీ। దేయని భక్తిసేవించెద॥ రావె॥

38. బలహంస—అటతాళము.

(పాటినెంచక మాటిమాటికివాదింప) అనేమట్టు.

నీనామకీర్తనము నిగమగోచరనే । నేనాటికినిమరువ శ్రీనాథనేబహు చిక్కులుదీర్పని । చిత్తమేలరాదో॥ నీ॥

భావజజనకనా పాలిదైవమునా। ప్రారబ్ధఫలమోయేమో నీవాడనని నిన్నునిత్యము వేడిన । నీదయరాముగదె॥ నీ॥

గట్టిగనీనామము ఖట్వాంగుడు రెండుఘడియలు। బట్టుదల స్మరియింపగనట్టె మోక్షమిచ్చి యనుదినసేవకున । న్నాదరింపనెబూనవు॥ నీ॥

సేతురామునావాశ్రితు నన్నురక్షింప। శ్రీకృష్ణపనిబూనవు చేతస్ఫూర్తిగనీ। సేవకింకరుడనే చేతులెత్తిమ్రొక్కెద॥ నీనా॥

39. అపహూపము—రూపకతాళము.

శ్రితగతికింబిరుదనీకు । చిద్విలాసమహిమమెన్న ॥ శ్రి ॥

గృతకృత్యుంజేడులేమ । కువలయంబునశ్రీకృష్ణ॥ శ్రి॥

శరణాగతరక్షకనే సిరతదీక్షనీనామ । స్మరణమెపుడు జేయుదునునీ । కరుణరాదదేమయ్య॥ శ్రి॥

భక్తబాంధవగోవింద ఫణిరాట్శయనాయనను । రక్తినిన్ను గొల్చెదను నను। ముక్తిమార్గగాము జేయవె। శ్రి॥

పాతకుడనునీపాద భజనకైంకర్యాధముడ । సేతురామ దాసుడన ।
న్నేతీరున బ్రోచెదొగ॥ శ్రిత॥

40 కల్యాణి — అటతాళము.

(తల్లినిన్ను నెరనమ్మినానువినవే) అనేమట్టు.

కల్లగాదుజుమికంజదళాక్షకృష్ణనా।యుల్లమెల్లరంజిల్లసేకదభక్తి॥ క॥

శ్రీధరజగదాధారమాంపాహి । సాధుమానసవాస భూధరధరమాధవనీదయ రాదుగనాయెడ। ననాధరక్షక బిరుదందితివిగదె॥ క॥

నీవెనాదైవమని నిత్యమేనునమ్మి । నీనామస్మరణంబు నిరతము జేయుదు నావెతదీర్పగ । నీకేలదోచదొనక గావమరెవ్వరేదిక్కు నాకు॥ క॥

సేతురాముడనీ। సేవాదురంధరుడ । నాతలవ్రాలది యేతీరోగదె । భూతలమందున నావలెనిమమల చేత జిక్కబడి । చింతిలువారు లేరె॥ క॥

41. శ్రీరాగం — రూపకతాళము.

(వనజాసన వినుతానతి) అనేమట్టు.

నారదాదిమునివంద్య । నాధా శ్రీపరంధామ॥ నా॥

కారుణ్యసాగరన। నష్టజీవుగడ తేర్పవె ॥ నా ॥

సదాభవత్పదారవిందము లెదన్నిల్పిగొల్చదనే। నుదయంబను దినవ్రతముగ నదయామదిరింగుమరుం। గదలకుండ బదిలపర్చి॥ నా॥

అనూనముగునీ నామజపం బనవరతము జేయుచు।వినిశ్చితనియమపూర్వకంబుగ।వినయంబనయంబు నునా।మనమందుంగన్పడంగొల్తు॥ నా॥

సేతురామదాసుడనా । దిక్కులవరిమితములుగదె।నీతలంపునాపైరాదేమయ్య । భూతేశానాతీరేరీతిని , బ్రీతిజూచిబ్రోచెనుగదె । నార॥

ఆరభి — ఆదితాళము

42 (కొలువై యున్నాడే) అనేమట్టు

జగదీశకృష్ణా । చారువిగ్రహ ॥జ॥

నిగమాంతవేద్య । నీరజాసనవంద్య । భగవంతభవదీయ । పాదసేవకుడనేను ॥ జ ॥

మురహర నాచిక్కు లుడిర్పుటకు । నీవేగ ప్రాపు నాదురితచయము
క్షమియించుటకు నీవేనా ప్రాపు విరతపరహింస దప్పించుటకు । నీవేనా
కాపు గరుడగమనా సంరక్షణకు । నీవాదిక్కు గదయ్యా॥ జ॥

పరమపావనం బగు నీపదసేవ । విధ్యుక్తముగ సరసమతియుతుడనై
నేజేయుచు యథావిధిగ । స్థిరచిత్తుడనై నీనామసంకీర్తనంబు । దేహము
బ్రాంగ బరమానంద భావమున బాడుచు । నీభజనము జేయుదు॥ జ॥

సేతురామ దాసుడను వాడనునే నోహోదేవ । భూతదయాపర
మూర్తి విగనీవు మహానుభావ। నాతాపత్రయమంతయు దీర జేసి దయా
నిధే । యాతతానుగ్రహవృత్తి గాపాడవె। శరణార్థి ర్శ్రీకృష్ణ॥ జగ॥

43. కల్యాణి—రూపకతాళము.

పరమపావనమూర్తి నీ। పాదపద్మభక్తుండనే॥ ప॥
సరసమతిని ననుబ్రోవగ । సంకల్పింపగ దేకృష్ణ॥ ప॥

వాసవాదిసురవంద్య వ్యాసాద్యఖిల మునిసేవిత । భాసమానచరిత
నా। పాపములు క్షమింపగదే। ప॥

భవన్నామసంకీర్తనంబు । పట్టుదలచే జేయు నన్నువరే రక్షించువా
రీవేగద నిర్మలాత్మ॥ ప॥

సేతురామదాసుడనో క్షీరాబ్ధిశయన । వినవే చేతనై నపట్టుకు। నీసేవ
జేయుభక్తుండనే॥ పర॥

44. కల్యాణి—ఏకతాళము.

చిదానందమూర్తి దేవ । సచ్చిదానందమూర్తి॥ చి॥
హృదానందముగనీపదారవిందము। లెదన్నిల్పిగొల్చెదర్ శ్రీకృష్ణ॥ చి
ఓపలేనిచిక్కులచేనే। బ్రాపులేకబడలితినయ్యా । యాపద్బాంధవ
యార్తజనావన కాపాడగదెనర్ । గంజదళాయతాక్ష । చి॥

శ్రీరుక్మిణీనాథ నేసేతురామదాసుడ। నారాయణావతార నన్బ్రోవ
గదవే మాయనిగన్న । సుకుమారశరీర॥ చిదా॥

45 ఆరభి—రూపకతాళము.

(చూతాము రారె సుదతులార రంగపతిని) అనేమట్టు.

మాధవభవన్నామ । మాధుర్యముదెలియుశక్తి॥ మా॥

యీాధరిత్రినేరికిగల । దిందీవరదళశ్యాము। మా॥

పంచభక్ష్యక్షీరాన్నాది । బహుపదార్థరుచులెన్న మంచిదైననీ నామ । మాధుర్యంబునకులోకువే॥ మా॥

పనసచూతజంబూద్రాక్ష। ఫలరసరుచులన్నియు, గనకవసనయుష్మ న్నామ ఘనమాధుర్యమునకులొజ్జు॥ మా॥

సేతురామదాసుడనా । చేతనైనవరకునీ। ప్రీతిగోరినినామం బాతత భక్తిస్మరియింతును॥ మాధ॥

46 శ్రీరాగం— రూపకతాళము.

బృందావనలోల, భక్తబృందావనలోల॥ బృం॥

నందియుంబదేలనను । సంరక్షింపుమోనుశీల॥ బృం॥

అక్రూరవరదనే నార్తిజెందితినిర । శక్రాది సురవంద్య శరణార్థిని గాపడర॥ బృం॥

యోగీశ్వర పూజితపాద సాగరగంభీరకృష్ణ । నాగరాట్ఛయన శ్రీమ। న్నారాయణబోవగదె॥ బృం॥

సేతురామదాసుడనో శ్రీనాధపరంధామ, నా తెరగంతయు నెరింగి నన్నడ తేర్పగదవే॥ బృందా॥

47. దేవమనోహరి—త్రిశ్రగతి — ఏకతాళము.

(గోపాలకృష్ణ నీగొప్పతనములెంచ గోపికలున్నారులే) అనేమట్లు.

కలకంఠార్చితపాద కష్టపంపారిన । నన్నతేరం జేయగదే చలమేలనా పైని సద్గుణగణసాంద్ర । సంరక్షింపవె శ్రీకృష్ణ। క॥

ఎంతవేడినగాని సుంతైననదయరా । దేమిసేయుదునయ్య చింతదీర నాచిక్కులుబోగొట్టి, స్థిమితుంజేయవె శ్రీకృష్ణ। క॥

పరమపావననామ పాతకవిరామనా । ప్రారబ్ధఫలముదేమో కరమ నురక్తిని న। న్నావవేడిన నీ। కరుణరాదుగదేకృష్ణ। క।

అష్టకష్టంబుల నార్తిజెందిననా । కాదరణములేదాయె నిష్టసిద్ధిగాక యుల్లాలునేనుంగడు । నిడుమలబడుదుము శ్రీకృష్ణ। క॥

చిత్తజుగన్నతండ్రి సేతురామదాసుడనా । స్థితిముందేమగునొకో యెత్తుదెలియకనే నిక్కట్లపాలైతి । నీశ్వర కాపాడవె। కల।

48. పున్నాగ — అటతాళము.

(ఏలవొంటిగనినుబొమ్మంటివి) అనేమట్టు.

స్వామినామీద నేమియుదయరా। దేమిసేయుదునయ్యా॥ స్వా॥
నేమముతో నీనామ మేమరకస్మరియించిన। గామితంబీయక కడగండ్లబెట్టెవా॥ స్వా॥

నీలమేఘవర్ణ నీవెనాదైవమని చాలనమ్మియుండియు। సచ్చిదానందమూర్తి చాలాయమునీపాద। వనరుహంబులసేవ జాలభక్తినిజేయుదు సాధుజనవంద్య॥ స్వా॥

పరమపావనమూర్తి పార్థసారథినీ। సరివేల్పు లేరు లేరు స్పష్టమది గనుక కరిరాజవరదనా। కష్టములుదీర్పంగ మొరబెట్టుచుననీకు। మ్రొక్కులిడుచున్నాను॥ స్వా॥

ఆపద్బాంధవుడ వార్తశరణ్యుడ। వాపదోద్ధారకుడ వనుచునందరందురు। శ్రీపతిశ్రీకృష్ణ సేతురామ దాసుండ। నాపాప మదియేమొ నామీదదయరాదు॥ స్వామి॥

49. రామప్రియ — త్రిశ్రగతి — ఏకతాళము.

నీవెనాకుదిక్కువినమ్మితి గోపాలకృష్ణ। నీకంటెనెవరులేరయ॥ నీ॥
కావుకావుమనుచు వేడ। గావబూనవుకంసారి॥ నీ॥

పాపులనెందరినోబ్రోచియు గోపాలకృష్ణ। పాపమగున నన్నుబ్రోచినన్। శ్రీపతీనీపాదసేవయె ప్రాపనినెరనమ్మియుండి। రేపుమాపుజేయుచుండిన నాపట్లందయరాదె॥ నీ॥

నీనామకీర్తనంబును గోపాలకృష్ణ। నీయందలిభక్తిచేతను। నానామార్గములజేతు నారాయణపరంధామ। యేనాటికినారక్షణ మేమినాకుగర్తవ్యము॥ నీ॥

సేతురామదాసుడనేను గోపాలకృష్ణ। నాతలవ్రాలెట్లులున్నదో। నీతాత్పర్యంబదేమొ నేనెట్లులదెలియవచ్చు। నీతారకనామమంత్రము నేనెప్పుడుజపియించెద॥ నీవె॥

50 మేచకల్యాణి-ఆదితాళము.

(హరినరకేసరి విమలవాగ్ఝరి) అనేమట్టు.

దేవనిత్యానందభావ లోకావనస్వభావ। మహానుభావ శ్రీకృష్ణ॥ దే॥

దేవేంద్రాదులైననీ వారమంచున్। భావంబుననిల్పి సేవింతురే। నీవేనాదైవమని నీలకంఠవంద్య సేవించెదనే॥ దే॥

దురాత్ములగునా సురారిసంఘము। పురాణపురుషబలిమార్ప। విరోధివర్గము హరింపెరియుని సురేంద్రాదులెంతో మురవంగ। స్మరజనక సురవంద్య పరమపవిత్ర పావననామ। నన్గాపాడవె॥ దే॥

పాపకర్ముడన్ బండితపోష్ట। తాపససేవ్యయోపరంధామ యేపగిదిన్నన్నేలుకొందువో। శ్రీపతిదేవా చిన్మయరూప యాదవోద్ధారకనన్ జేపట్టగదవే। చిన్నచూపుచూడక శ్రీకృష్ణగోవింద॥ దే॥

శ్రీరుక్మిణీశ సేతురామదాసుడ। సారహీన సంసారకష్టముల। భారమెక్కువై బడలికజెందితి। నేరిమిలేదయ నిర్వహించుటకు గారుణ్యసాగరనీ। కటాక్షవీక్షణ మనుగ్రహింపవే॥ దేవ॥

51. ధన్యాసి—ఆదితాళం.

(పరాకుసేయుట పాటిగాదురా) అనేమట్టు.

నిన్నేనమ్మితి నీరజాక్షయో। నిగమాంతవేద్య॥ ని॥

కన్నడసేయక కాపాడగదే। కరుణాంతర్యామి శ్రీకృష్ణ॥ ని॥

చిరకాలముని సేవజేసినను జేపట్టవదేమి। పరమదయాళుడవని బిరుదుండియు బాలింపవునా పాపకర్మఫలమా॥ ని॥

నావార్ధక్యము నానావిధముల నలకడపడెగదవె। భావజజనక పార్థసారధి ప్రాపీవెనాకు॥ ని॥

రక్షితసజ్జన శిక్షితదుర్జన పక్షివాహనపరమాత్మ। కుక్షిస్థితబ్రహ్మాండపాలక రక్షింపుము సేతురామదాసుడను॥ నిన్నే॥

52 దర్బారు—అటతాళము.

(శుకయోగి జెప్పెకృష్ణునికథయభిమన్యుసుతునకుహితవుగను) అనేమట్టు.

పాకారిపూజిత పాదాంబుజనన్। బరిభూతవ్యథజేయవే॥ పా॥

నాకష్టములుదీర నాకే వెరవు లేదు। నీకైంకర్యమె దిక్కు నిగమగోచర కృష్ణ॥ పా॥

మతిహీనుడనై మంచిచెడ్డలు గానక యతిధన వ్యయము జేసి యతిగ చిక్కులబడితి। క్షితినిల్వ సంసార స్థితి దుస్తరంబాయె। వెతలుదీర్ప నాకు వేరెప్రాపెవరయ్య। యితరదైవంబులను నేనెన్నటికి నమ్మినది లేదు। రతీమనోహరజనక దేవా। రక్షించి బ్రోచికింపుమయ్య॥ పా॥

అనుదినము నీకీర్తనమె బాడుచుందు। దనుజాంతక పరమధర్మబోధక దేవ। మనసిజారివంద్య మాధవ పరంధామ। యనఘ యనయము నిన్నాశ్రయించినవాడ। సనకనుత సతతంబు నీపద సరసిజంబులె గొల్చుచుంటిని। వినయపూర్వక ప్రార్థనంబున వేడెదను గరుణింపగదవే॥ పా॥

శ్రీలక్ష్మీనాథ నేసేతురామదాసుడ। వాలాయము నీవాడగ నమ్మియుంటి। గాలవైపరీత్యమున గడగండ్లబడుచుంటి నీలమేఘశ్యామ నీవే నాకుదిక్కు। కాలయాపన మేలనే నాకష్టములు తీర్పంగగదవే। యేలీల నన్నావజాతువో యేమని మొరలిడుదునయ్య॥ పాకా॥

53. అమీరు కల్యాణి — అటతాళము.

(పరమహంసయానృపమునకు జెప్పి) అనేమట్లు.

స్వామి నామీద నేమియుదయరా। దేమిసేయుదునో కృష్ణ॥ స్వా॥

సామజవరద నీ నామస్మరణం బెపుడు నేమముతో జేసితి నిరతదీక్షబూని॥ స్వా॥

అనాథరక్షక యాశ్రితశరణ్య కనకాంబరధర కరుణాపారావార। ధనహీనదశకులోనై తాళగలేక యనిశమార్తి జెందితి,నోర్వగలేనె మునిజననుతిపాద రక్షింపవె పనిగాని గోవింద। మనుజలోకములోన నామాడ్కి నేమానవుడు మిక్కిలి। దినదినా వత్సరంబరల త్రెళ్ళుడుగదె దీనావన॥ స్వామి॥

భవదీయ భవ్యపాదప్రసాదకణలబ్ధి। ధృవమని నీచరణతోయజ భక్తినుంటి శివనుత చరిత నే నిజముగ నీ। సేవకింకరుడనైతి నీదయ లేదె। నెపరివాడనగుదు భక్తబాంధవ। భవభయనాశక కువలయేశ్వర గోపాల

కుటిలకుంతలి రుక్మిణీప్రియ । నవనీతదధిచోరయో కరుణాలవాల శర
ణార్థిని। స్వా॥

శ్రితరక్షణైకబిరుద శ్రీమన్నారాయణనీ। సేతురామదాసుడ చిక్కు
లంజిక్కితినాకు। బ్రతుకుదెరువులేదె యేమిసేయుదు వెతలపాలైతిగదవె
నాసంసారస్థితి ముందెట్లుండునో । ముందికనాగతి యేమిగానున్నదో ।
పతితపావననామ నీపాదభజనమె తారకంబని। సతతభక్తిని జేయుచుం
డును స్వామినను గాపాడగదవె॥ స్వామి॥

54. యదుకులకాంభోజ—అటతాళము.

(హరికథా సుధాపానము సేయవే వసుధానాథ) అనేమట్టు.

గుణమణినినేగొల్తునుగానదా। గోపాలచూడామణి॥ గు॥

అణుకేణు పరిపూర్ణుడవగు నీవేనాకుది। కృష్ణనుచు నీనామస్మరణము
జేయుచు॥ గు॥

నీపాదకమలంబు నిరతంబు సేవించుచు । పాపనాశార్థమై పలుతె
రంగులబూజించుచు నోపాతకవిరామ । నిన్నేనమ్మితి శ్రీపతిపరంధామ
నాకునీవెప్రాపు సుగుణధామ నన్నావనీవె కాపుగోవిందనామ। నన్నడతేర్ప
నోపుదైవమునీవెగద యనియోజనార్దన నీవెనాకుం బ్రోవనుచునీకీర్త
నంబును। రేపుమాపని యనక బాడుదు। గు॥

పరిపోషిత భవద్భక్తజన సమూహ । గిరిజనాథ ప్రభుప్రీతి సురగణ
వంద్య గిరిధర దేవ ముకుంద । నీకుపరమానంద భావజాగేలనే। కరుణ
చేనన్నావసదా జేయుదు । మురహరనిసేవదయానిధ పరమపురుష నేను
చేసిన పాపములుక్షమించినన్ను । సరసమతి భావనుని జేయవె । సాధు
జనసంఘ సంరక్షక। గు॥

చేతోమోదమునీ సేవకైంకర్యము । సేతురామదాసుడ చిరకాల
మునుండి యాతతభక్తితోడ । జేయుచుంటిదగురీతి సద్బుద్ధితోడ। నది
యేనీకుబ్రీతియను మనముతోడ । నీయార్తరక్షకఖ్యాతి నమ్మకముతో
డ। మహానుభావ నీతారకనామమంత్రము నేనెప్పుడు జపియించెద ।
నాతాపత్రయముదీర్చి నన్నాపాడగదే శ్రీకృష్ణ। గుణ।

55. కమాసు — ఏకతాళం — చతుశ్రగతి.

(జయజయమంగళ లయపరమేశ) అనేమట్టు.

మురహరనగధర ముక్తిప్రదాత॥ ము॥

కరుణాసాగర కంజదళాక్ష॥ ము॥

నిన్నేనమ్మితి నీరజనాభ। కన్నడసేయక కాపాడగదే॥ ము॥

పరమానందభావఫాలాక్షవంద్య। పరమభావమే లెపలింపవెనన్ను॥ ము॥

శ్రీసతీప్రియ నే సేతురామదాసుడ। నీసాటిదైవము నేగానలేనే। ము॥

56 సురట — ఏకతాళము.

గోవిందం భజేహం। గోపగోపీనాయకం॥ గో॥

భావజారిపూజితపాదం। భక్తసందోహ మానసవిహారం। గో॥

సనకాదిమునినుతచరితం సత్యభామా తాడితశిఖరం। కనకవసనశోభితగాత్రం, కంజదళాయతనయనం। గో॥

అజరుద్రాదిత్య మరగణవంద్యం। నిజభజనపరాయత్త చిత్తం త్రిజగన్నుతాద్భుతదివ్యతేజం। భుజగనాయక వాహనమహావిష్ణుం॥ గో॥

శ్రీమన్నారాయణ కల్యాణస్వరూపం, సేతురామ దాసావనం, భూమిభార నాశకావతారకృష్ణం। భుక్తిముక్తిదాయక సచ్చిదానంద మూర్తిం॥ గోవిందం॥

57. ఫరజు — ఆదితాళము.

(రంగారాజ యిందురారానాయన) అనేమట్టు.

రాధామనోహర రారాకృష్ణ। రా॥

ఆధారహీనుడ నార్తిజెందితిజగ। న్నాధననుబ్రోవవేగరార॥ రా॥

ఎన్నోదినములనుండి నిన్నేనమ్మిననన్ను। జిన్నబుచ్చెదునీ చిత్తమోయి లోప్పెర॥ రా॥

ఆశ్రితకల్పవృక్షమనుచు బిరుదుండియు। నాశ్రయించిన నన్నథోగతి పాల్జేసితి। రా॥

రాతిరిపగలుడగుకీర్తి న్నినుభజియించు। సేతురామదాసుడగా జేపట్టిరక్షింపను। రాధా॥

58. అఠాణరాగము — అటతాళము.

(అక్కరలేదుఓయవ్వ పాలివ్వ) అనేమెట్టు.

నీరజనాభం భజేహం। నీ॥

నీరజాసననుతం । నిర్మలనిత్యానందం॥ నీ॥

సారహీన సంసారార్ణవతారకం । మారకోటిసుందరం మేరుసమాన ధీరం॥ నీ॥

గోపగోపీనాయకం గోవర్ధనోద్ధారకం । పాపకర్మనాశకం । భక్తిముక్తిదాయకం॥ నీ।

సేతురామదాసావనం । శ్రీగోపాలకృష్ణం । పూతనప్రాణహరణం । ఫుల్లసరోజనయనం॥ నీరజ।

59 దేవగాంధారి — ఆదితాళము.

(క్షీరసాగరశయన) అనేమెట్టు.

ఫాలలోచనవినుత నన్నాపాడగదవే శ్రీకృష్ణ॥ ఫా॥

నీలమేఘవర్ణ నీపాదసేవానిరతి। గాలముగ నుపుచుందు రక్షీకృష్ణ। ఫా।

దీనరక్షకవినవె నాకు దిక్కు నీవె శ్రీకృష్ణ। నీనామకీర్తనంబు నిరతము జేయుచుందు గానవైనరావు గదె శ్రీకృష్ణ॥ ఫా॥

సేతురామదాసుడను నాచింతలు దీర్చగదే కృష్ణ। పాతకరహితు జేసి భవభయార్తి దీర్చి వితరాగు జేయుమో శ్రీకృష్ణ॥ ఫాల॥

60. గౌరీపంతు — ఆదితాళము.

(కటాక్షించుతిరుపతి) అనేమెట్టు.

మహాత్మకృష్ణ కృష్ణ॥ మ॥

మహానుభావనను రక్షింపవె॥ మ।

పాపకర్ముడను బాపాత్ముండను । నీపాదసేవనిత్యము జేయుదు॥ మ॥

రక్షితసురబృందరాక్షసాంతక। పక్షిరాజవాహన బ్రహ్మాదిసంసేవ్య। మ॥

సేతురామదాసుడ శ్రితకల్పద్రుమ। యేతీరునన న్నేలుకొనియెదో। మ॥

61. కేదారగౌళ — అటతాళము.

(ఇందీవరశ్యామరామ) అనేమెట్టు.

గోవర్ధనోద్ధరరార । యోగోపాలచూడామణిరార॥ గో॥

కావుకావుమని గట్టిగ మొఱలిడు నన్నీవాదరింపవు నీరజాసనవంద్య యేవగను నీదయగల్గునో యేమిసేయుదుననుచు నాభావమున జిక్కులను బడుచు బరితపించుచుంటిదేవ। గో।

పరదైవములనమ్మలేదుగ యనవరతము నిన్నెనమ్మితిగ పరమదయాళో ఘోరపాతకవిరామహర పూజితపాద యనాథరక్షక స్థిరమతిని నీచరణసేవయె నిరతిభక్తిని నమ్మిజేసెను నరునినను రక్షింపగను నీకరమగు ధర్మంబుగాదె॥ గో।

కరినిగాచిన హరివిగావ నాగాసిదీర్చి బ్రోవలేవ పరిపరివిధముల బ్రాధించెడి నన్పరిభూతార్తు జేసి పాలింపనోపవు కరముదుస్తర కష్టములచే గందికుందుచు గాలయాపన జరుపుకోజాలనిదాసుడ జాలినైనను దోచి బ్రోవవు॥ గో॥

శ్రీనివాసచిద్విలాస నేనీసేతురామదాసాధముడ హీనభాగ్యుడనేని డుమలబడితిని నేనవరి నితరులనేర్వ యాచింపగ సూనశరునింగన్నతండ్రి శూరరాక్షససంహారి పూనినను రక్షింపవలెజుమి ఫుల్లాబ్జలోచనహరి॥ గో॥

62. హరికాంభోజి — త్రిశ్రగతి — ఏకతాళము.

(శ్రీశ దనుజేశ మదవినాశ) అనేమట్టు.

బాలగోపాల బాలకృష్ణ। దయానిధే। బా॥

లీలామానుషవిగ్రహా। నాకుంగాలమెక్కువలేదుగ సుశీలనిన్నెనమ్మితినదేల నన్గావనెల్లవు। బా।

నీపదసేవేగ నేజేయుచున్నాడనె నేపాటియునున్నామది నేలోపము లేదుగదె। పాపంబుక్షమియించి। పావనునిగా జేసి। పాలింపవె నన్గ్రుష్ణా। బా।

వాసవనుతతేజ శ్రీనివాసరుక్మిణీశ। వ్యాసాదిమునివంద్యా వందేహంగోవిందా। నేసేతురాముండ। నీవేనాకుంబ్రాపు నీరజాక్ష రక్షింపవె॥ బా॥

63. కన్నడ — రూపకతాళము.

(శ్రీనారదనాద సరసీరుహభృంగ శుభాంగ) అనేమట్టు.

గోపాలబాలకృష్ణ గోవింద నీభజనపరుడ। గో।

రాపుజేసెదేల నెనర। రక్షింపగదేమహాత్మ॥ గో॥
మారకోటి సుందరరూప। మధుసూదనచక్రధర। ఘోరదానవాంతకరూప నీరజాసనాదివంద్య॥ గో॥
శరణాగతత్రాణ బిరుదువహించియున్న గరుణజూడవ దేమయ్య గరుడగమన కంజాక్ష॥ గో॥
క్షీణదశ సంకటపడు సీతురామదాసుడనో వేణుగానలోలా నావెతలుదీర్చి కాపాడవె॥ గో॥

64 గుమ్మకాంభోజి — అటతాళము.

(భజరే భజమానసరామం) అనేమట్టు

దనుజాంతక నీదయరాదే కృష్ణ॥ ద॥
మనసిజుగన్నతండ్రి మాధవమాంపాహి॥ ద॥
కలశాంబుధిశాయికనకాంబరధరసలలితమతివర విలసిల్ల జేయవె॥ ద॥
ధరణీధరధర కరిరాజవరద కరుణజూచి నన్నుగావగదే కృష్ణ॥
శ్రీరమానాధ చిన్మయగాత్ర చేరదీసిబ్రోవవె సీతురామదాసుని॥ ద॥

65 పరజు — ఏకతాళము.

(దాశరధివంటి పరదైవమేదె) అనేమట్టు.

గోపాలకృష్ణ నాప్రాపీవెగద॥ గో॥
నేనేపరదైవము నెరుగంగదె। గో॥
ఆపదోద్ధారక యాపజ్జావనరా పేలన బ్రోవ శ్రీపతిపరంధామ॥ గో॥
ఓశివార్చితపాద యోంకారస్వరూప శ్రీశాపరమేశ నాకేశాది సురవంద్య॥ గో॥
శ్రీసత్యాప్రియ దేవసేతురామావన భాసమానరూప భద్రస్థితి బ్రోవవె॥ గో॥

66. కల్యాణి — రూపకతాళము.

(దేవీ మీనాక్షీముదం దేహిమేసతతం) అనేమట్టు.

దయరాదే శ్రీకృష్ణ। ధాతృపూజితచరణ॥ ద॥
నియమపూర్వకవ్రతముగ। నీనామముస్మరియింపుచు భయభక్తుల

నీభజనము। పట్టుదలగ జేయుచునవి నయమనస్కుండనై। నాయభీష్ట
సిద్ధికొరకు నియతినీకీర్తనంబు, నిర్మలాత్మ బాడెదనుగదె॥ ద॥

కనకవసనధారి గరుడవాహనసంచారి। దినకరశతకోటి తేజ దివ్య
మంగళవిగ్రహా। యనవరతం బేసీ పాదాంబుజములు సేవించుచు సన
కాదిమునిసేవిత సన్నుతింపుచుండుంగదె। ద॥

సురరిపుమదహరణ కరివరదననావనె। పరుషభావమేలనెనా। పాలి
చైవమావాగదె। నిరతదీక్షబూని నేను నీసేవాకైంకర్యము, పరమభక్తి జే
యుదునే। పరమపురుషభక్తావన॥ ద॥

శ్రీరుక్మిణీనాథ సేతురామదాసుడనే। నేరమేమి లేదు నాయెడ। నిన్నే
నరనమ్మినవాడ। సారహీనసంసార భారంబ పారంబయె। నేరీతిం
బ్రోచెదో నీ। వేగతిగద నిశ్చయముగ॥ దయ॥

67 పున్నాగవరాళి - ఆటతాళము.

(రారాకుమార కన్నెనిముద్దులివర బంగార) అనేమట్టు.

మందభాగ్యుడనే గోపాలకృష్ణ మందభాగ్యుడనేను॥ మం॥

మందభాగ్యుడనాయందు నీదయరాదా। మందానందమూర్తి మాధ
వ బ్రోవవె। మం॥

రెండేగడియల కాలముఖట్వాంగుడు నిన్నెంచుమనమున గొల్వనా
ఖండకైవల్యమునవి కరుణించియు జిరకాలముద్దండభక్తి సేతురామ
దాసుడన్నిపాదసేవ మెండుగను నేజేసినను నామీద నీదయరాదు ధర్మ
మెయుండ నాకెంకెవరయ్య యాదరించికడ తేర్పవె॥ మంద॥

68 కళ్యాణి - ఏకతాళము.

నందుముద్దుపట్టికృష్ణ నన్నాదరింపవే। నం॥

వందనమర్పించెదనె గోవిందరక్షింపవే। నం॥

బాలయోకరుణాలవాల భక్తజనరక్షణశీల యాశ్రితాభిపోషణలోల
గోపీసతీవంచన లీలయనాథ జనబృందపాలనక బ్రోవనీగయ రాదేల
యో గోపాలబాలకృష్ణ। నం॥

యీశబ్రోవవే పరమేశబ్రహ్మాండ సృష్టిస్థిలయేశ సేతురామదాసా

వనే నిన్నే నమ్మితి జగదీశ శతకోటి సూర్యప్రకాశ జగత్ప్రితిశోభితస్వప్ర కాశ యో గోవింద బాలకృష్ణ। నందు॥

69. శహన — ఏకతాళము.

(రామనందనం, ఓరఘునందనం రామ) అనేమట్టు.

బ్రోవవే యో వేణుగోపాలకృష్ణ బ్రో॥
నీవాడనే నిన్నే నమ్మితికృష్ణ। బ్రో।
ఇమ్మని వరములివ్వమని నమ్మినిను నేడిన సమ్మతిలేదాయె॥ బ్రో॥
నీదయనిగమాంతవేద్య రాదదేమయ రాధాలోల॥ బ్రో॥
దాసుడని నే సేతురామ వాసవాదినన్నుత వందేహం కృష్ణ॥ బ్రో॥

70 బిలహరి — అటతాళము.

రావే శ్రీకృష్ణ దేవననురక్షింపు రా॥
నీవే నా దైవమని నెరనమ్మియున్నా నన్నావరావదేమయ కాంచనాంబరధర। రా।
ఎన్నో దైవములున్న నిన్నే నెరనమ్మినాడ గన్నడజేయక కరుణాలవాలబ్రోవవె। రా।
భక్తబాంధవ నీపాదపద్మముల నాసక్తిచేభజియింతు సంరక్షింపవె దేవ॥ రా॥
సేతురామదాసుడ రాత్రిరి। పగలనక నీతారకనామము। నిత్యము భజియింతు॥ రావే॥

71. జంఝూటి — రూపకతాళము.

ఆనందమూర్తినేను కనులగంటిని) అనేమట్టు.

గోపాలకృష్ణదేవ నాప్రాపునీవెగదె॥ గో।
నాపట్లందయరాదె నాబ్రితుకు దెరవెట్ల॥ గో।
నీసేవాకింకరుడన్నానిర్భాగ్యదశదొలగదు శ్రీసదానందమూర్తినను జేపట్టంగానొల్లవు।గో॥
పరిపోషితసాధుసంఘ పరమాత్మమహానుభావ దరిజేరగ దారిజూపు నాదారిద్ర్యదశదొలంగి। గో॥

దయానధే సేతురామదాసుడ నంసారభయవిదూరు జేసినన్నుభద్రస్థితికిం జేర్పవే ॥గోపాల॥

72 తోడి — అటతాళము

(ఎందుదాగినాడు శ్రీరాముడు) అనేమట్టు

ఎవరుదిక్కునాకుశ్రీకృష్ణ ॥ఎ॥

భవభయహరనీపాదసేవకుడనే నపరివాడనగుదునీవునన్ విడనాడ॥ఎ

చిరకాలమునీసేవకై ంకర్యము నిరంతరవతదీక్షగ నేజేయుచుంటిని॥ ఎ॥

ఎన్నోవిధముల సర్వేశ్వరనిను । నమ్మియున్న నాయాసంతె । సున్నజేసితిగదె ॥ ఎ॥

శ్రీలక్ష్మినాధ నేసేతురామదాసుడ కాలవై పరీత్యమాయె గడగండ్లపాలైతి ॥ ఎవరు॥

73. శుద్ధసావేరి — అటతాళము.

(నీరజనాభుని నెరనమ్మినవారి) అనేమట్టు.

శ్రీవేణుగోపాల చిన్మయస్వరూప । శ్రీకృష్ణమహాప్రభో॥ శ్రీ॥

నీవేనాధైనమని నెరనమ్మియుంటినన్నేరీతిబ్రోచెదవో గోపాలకృష్ణ॥ శ్రీ॥

కనులపండుగాగకన్పడినావు నాకష్టముల్ గడతేర్పవే యనువుమీరనన్నాదరించి నాయాపదలుదీర్పగదె శ్రీకృష్ణ॥ శ్రీ॥

ఎంతోదీనతను నేనెంతగప్రార్ధించిన సుంతైనదయరాదుగ పంతమునాతోను పరమాత్మవాసుదేవ పతితునన్నుంగావవే॥ శ్రీ॥

శ్రీశరత్కైరవ చిత్తసేతురామదాసుడ మితిలేనిజిక్కులంబడి యతిగుందుచున్న నన్నాపదోద్ధారక హితమతిన్ గరుణింపవే॥ శ్రీవేణు॥

74. నాయకి - ఆదితాళము.

(పరినీ సరివేల్పెవరురకృష్ణ ధారుణిలోపల తలచితలచిచూడ) అనేమట్టు.

నీనామకీర్తనమేసతతముకృష్ణగానముజేయుచుగాలముగడుపుదు॥నీ॥

నానాభంగుల నావెతల్దీర్పగ నాధా మొరలిడ నన్నావదలపవు ॥ నీ ॥

ఇష్టకష్టముల నలసితిగదెనా । కష్టముల్దీర్చి నన్గడ తేర్పవుగదె॥ నీ ॥

సుమశరజనకసుగుణవిభూషణ యమరవంద్య నన్నాదరింపవుగదె॥ నీ॥

రాధాప్రియ సేతురామదాసుడ ననాథన్న న్గరుణంజూడవుగదె ॥ నీ॥

75. శహన — ఆదితాళము.

(తనయుడుగ న్గైజూడరె నాకుముద్దుల) అనేమట్టు.

సుమశరజనక బ్రోవవె సురాసురవంద్య॥ సు॥

కమలనేత్ర కృష్ణ కష్టసంసారినన్ను॥ సు॥

భవదీయ దివ్యపాద పంకేరుహములునే ననవరతవ్రతవిధిగా భవభయార్తిహార భజియింపుచుంటినే॥ సు॥

రక్షితసజ్జనబృంద మహానుభావ శిక్షితదుర్జనసాయోడ నక్షీణకరుణాకటాక్షవీక్షణము ప్రసరింపవె॥ సు ॥

శ్రితపోషణాంచిత చిత్తదయాసింధో సేతురామదాసుడ నన్ను హతకలుషు జేసి పరిశుద్ధాత్మునిగ జేయగదవె॥ సుమ॥

76. పంతువరాళి - ఆదితాళము.

(వదలనేరనయ్య శ్రీహరిని నాదుచిత్తము) అనేమట్టు.

వదలనేను వదలశ్రీకృష్ణ నీపాదము॥ వ॥

సదయహృదయ నాహృదయస్ఫూర్తిగ కదలకబట్టితికరుణాజలధే॥ వ॥

ఎన్నోవత్సరములనుండి నిన్ను సేవింపుచు నున్నాడనుగదే నేనన్ని విధంబుల విన్నవించినను చిన్నబుచ్చెదేమొ చిత్రవిచిత్రము॥ వ॥

సంసారకష్టములెంతో నన్నుంబ్రాణహింసం జేయుచున్నవిగహంసవాహనాద్యాదిత్యవందిత కంసనృశంసా కాపాడంగదె॥ వ॥

శ్రీయుగపతిపరమాత్మ నన్నురక్షింపవె సేతురామదాసుడవేయిమాటలేల వేదాంతవేద్య నీయందేమది నెలకొల్పినాడనె॥ వదల॥

77. కేదార — ఆదితాళము.

(శ్రీరామచంద్ర నరేంద్ర రక్షితామరేంద్ర) అనేమట్టు.

గోపాలకృష్ణ మహాత్మ శిక్షితాసురకాండ ॥ గో ॥

నాపాలిదైవమీవెయనినమ్మితినాదుకోర్కులిచ్చికృతార్థుజేయవె॥ గో॥

పాపకర్మరతి బ్రిబలుజనంబుల పాపములనుబాపనోపు నీవేనాపాపములను బాపబ్రోవని నినువేడెద బద్మనాభ పాపవిదూర బ్రోవవె॥ గో॥

మనసిజవైర్యాదిసురార్చిత పాదయుగళమాధవ శ్రీ నారదాదిముని వంద్య యనుదినము నీపాదపద్మభజనము వినయవిభూతిమెరయ జేయుదు గావవె ॥ గో ॥

సదమలగుణమణిగణ శోభితమో సదానంద సేతురామ దాసుడనే సదయహృదయ నీతారకనామము సదాజపింతు నన్గరుణంజూడవె॥ గో॥

78 హిందూస్థాని తోడి - రూపకతాళము.

(బారో బాపురుతాణిగె) అనేమట్టు.

సంసారకష్టంబుల హింసకు దాళగలేనె కృష్ణ ॥ సం॥

ఫణిరాట్శయనా యైన రుణబాధ దుస్తరమాయె నను మాతృయు సతాలేద యంబుజోదర బ్రోవగదె ॥ సం ॥

దెబ్బదినుూడేండ్లునిండె నిబ్బరము హ్రాస్వమాయె గొబ్బున రక్షింపగదె గోవిందమహానుభావ॥ సం॥

రాధామనోహర సేతురామదాసుండ ననాధన్నను గరుణింపవె సాధుజనావనదేవ ॥ సంసార ॥

79. భైరవి - రూపకతాళము.

(నారాయణనీపదములునమ్మితి ననుగరుణింపుము. అనేమట్టు.

శ్రీగోపసతీప్రియ శ్రీమన్నారాయణ నాగభూషణార్చితపద నాదై వంబీవెకృష్ణ ॥ శ్రీ ॥

అరుణోదయాత్పూర్వంబను దినము నీ నామస్మరణము నేజేయు చుంటి సాక్షాత్కరింపగదె॥ శ్రీ ॥

కలుషాత్ముడనాజీవిత కాలంబెక్కువలేదుపలుమారులుప్రార్థించెద బాపవిముక్తుం జేయవె॥శ్రీ।

దాసాధమసేతురామదాసుడ నోపరంధామనీసాటిదైవములేడె నీసే వాకింకరుడనె ॥శ్రీగోప॥

80 యమునాకల్యాణి— ఆదితాళము.

(రక్షమాంసదాము రామహరేశ్రీ నారసింహ) అనేమట్టు.

రక్షణమెగోరినాడనె గోపాలకృష్ణ ॥ర॥

అక్షీణదయాకటాక్ష వీక్షణమెనిక్షేపము ॥ర॥

నీమహాత్మ్యవస్తుస్థితి నెరుగువారేరు లేరు సామజ వరదానన్ను సంర
క్షింపగదె దేవ ॥ర॥
పృథివిలో నన్నుబోలు పుట్టు పాపి లేడయ్య యధమాధముడను నీవే
యాదరించి బ్రోవగదె ॥ర॥
శ్రీసదానందమూర్తి సేతురామదాసుడ నాదోసములం బారదోలి
నీసన్నిధి జేర్చుకొమ్ము ॥ రక్షణమె ॥

81 మేచకల్యాణీ — ఆదితాళము.

(సరసిజదళాక్ష శౌరిహరి) అనేమట్టు.

ఆగమవేద్య దేవకృష్ణ ॥ఆ॥
భోగిశయన గోపాలముకుంద ॥ఆ॥
దినకరశతకోటి దివ్యతేజయుత మనసిజ జనక కృష్ణ గోవింద ॥ఆ॥
నారదసంగీతనందిత హృదయ శ్రీరమణీశ చిద్విలాస కృష్ణ ॥ఆ॥
శ్రీయాద్రిని నే సేతురామదాసుడ నాయాపదల్దీర్చి నన్బ్రోవుము రారి ॥ఆ॥

82 షణ్ముఖప్రియ — ఆదితాళము.

(నలుగిడరార సుందర యదితసుకుమార) అనేమట్టు

గోపాలకృష్ణహరి గోవర్ధనోద్ధర ॥గో॥
నీపాదపద్మము నేనమ్మి గొల్తును నాపాపమది యేమొ నన్గావ నొల్లవు ॥గో॥
నీనామకీర్తనము నిరతము చేయుదు నో నారదవంద్య యోంకారరూప ॥గో॥
భక్తజనబాంధవ భవభయహార దేవ ముక్తిదాత నీవె మురహర బ్రోవవె ॥గో॥
శ్రీశాదేవేశ సేతురామదాసుడ నీశజగదీశ నన్నేలుకో పరమేశ ॥గోపా॥

83 శహాన — ఆదితాళము

(తనువును బెంచిన తనకు నేమి ఫలమౌను) అనేమట్టు

సర్వశక్తిసంపన్న సర్వాంతర్యామివి నీవె నిర్వాణదాతవీవె నిగమ
సంచారకృష్ణ ॥స॥
పాపాత్ము లెందరో నీయెడ భక్తిం గృతార్థులైరి నీపాదభజన జేసితి
శ్రీపతి నన్గావడవు ॥స॥
సామజవరద నీనామకీర్తనమెపుడు నేమముతో నే జేయుచుంట నీద
యరాదుగదె ॥స॥

ధరణిని సేతురామదాసు డనబుట్టినాను కరుణించి నన్ను బ్రోవవె ఘన
మనీష ననఘ ॥ సర్వశక్తి॥

84. హిందూస్థాని భైరవి—రూపకతాళం

(మంగళంగ మదనభంగ మానసుసంగ) అనేమట్టు.

శ్రీవేణుగానలోల శ్రీహరిదేవ॥ శ్రీ॥
నీవేనా దైవమనినిరతము సేవింతు ననీవిటునన్నేడనాడనీకున్యాయమా॥ శ్రీ
భవదీయానుగ్రహ పాత్రుడ నేనోయవతారపురుష నన్నాదరించవె॥ శ్రీ
సాధుజనావనశీల సాక్షాత్కరింపవె శ్రీధరనన్ రక్షింపగ జేపట్టగదె॥ శ్రీ
సేతురామదాసుడనే శ్రీరమానాథ సతారకనామమంత్రము నిరతము
జపింతు॥ శ్రీ॥

85. జుజావంతి—జులాప్ తాళము.

(గంధములదు మాకాంతిరుక్మిణి శ్రీ) అనేమట్టు.

నీరజాక్షయో నీరేజనాభ॥ నీ॥
సారెసారెకున్ సరసహృదయ నాభారమునీదే యనిపలు మారు
మ్రొక్కితి॥ నీ॥
భక్తబాంధవ పాపవిదూర యాసక్తి బారనీసత్పాదసేవనా శక్తికొ
లదిజేయు శరణార్థి నయ్య॥ నీ॥
పరమోత్కృష్ట పావననామ నిరుపమ తేజనీవాడనునే గరమనురక్తిగా
గావవెభూతేశ॥ నీ॥
భూతలమునవిని నీతునబుట్టితి సేతురాముడ శ్రీయుతపతిననీ ఖ్యాతి
మీరగబ్రోతిబ్రోవగదె॥ నీరజాక్ష॥

86. ధీరశంకరాభరణము-ఏకతాళము-చతుశ్రగతి.

(హారతివ్వరెమీరు సారసాక్షులంతగూడి) అనేమట్టు.

చేరజీర నెల్లవున్ శ్రీకృష్ణమహాప్రభో॥ చే॥
నేరమేమినాయెడ నీరజాసనాదివంద్య భారముగదోచితిన పద్మనాభ
నీకు నేను॥ చే॥
వాసవాదిసన్నుత నీసమానదైవమేరు భాసమానస్వరూప భక్తునను
బ్రోవవె॥ చే॥

నీపైభక్తి నెందరో నిశ్చయకృతార్థులైరినా పాపకర్మమేమొ నా బ్రతు కిట్టులాయె ॥ చే ॥

సేతురామదాసుడ నీసేవాపరంపరపరుడ ఖ్యాతిగనాదరించి కడ తేర్పవె దేవ ॥ చేర ॥

87. అఠాణా—రూపకతాళము.

(గంధములదరమ్మ మనవందనందనునకు మేన) అనేమట్టు

నందనందనగోవింద నాయందునీ దయరాదుగదె॥ నం॥

సుందరాంగ సతతమునీకు వందనంబు జేయుదునే॥ నం ॥

నీలమేఘవర్ణ నిన్నే చాలగ సేవించుచుంటినేల నాపైదయ రాదేయే మిక నాకు గర్తవ్యము॥ నం॥

బుధజనసన్నుతచరిత విధిగానినెనమ్మియుంటి నధమభక్తుగానైననా దరింపుమా పద్మాంధవ! నం॥

శ్రీరమేశ శ్రీహరినే సేతురామదాసుడనె మారారిపూజిత నీ మరు గుజొచ్చితి రక్షింపవె॥ నంద॥

88. పూర్ణచంద్రిక —రూపకతాళము,

(అమృతపానము కృష్ణునివిమలగానము.)

సృష్టిస్థితిలయకర్త శ్రీకృష్ణ కరుణాధామ ॥ సృ॥

అష్టకష్టములగ్రహించితి నార్తజనావనబాంధవ। సృ॥

పట్టినపట్టునదలకనీ పాదభజనమెపుడు జేయుదు గట్టిగ నిన్నేనమ్మితి గరుణాత్మకాపాడవె ॥ సృ ॥

అభవానీదయయే నాకాధారము శ్రీనాథ యిభరాజవరద నన్నేతీరు నరక్షించెదో॥ సృ॥

దీనజనావన దీక్షాదీక్షుడ సేతురామదాసుడనే ననవరతంబు నిన్నే ని శ్చయముగ సేవించెద॥ సృ॥

89. అభోగి—ఖండగతి—ఏకతాళము.

(అంగజమదహర తవజయ మంగళం) అనేమట్టు.

శ్రీకృష్ణస్వామి నాచిక్కుదీరగను॥ శ్రీ ॥

నీకృపగోరితినిగమాంతసంచార నాకోర్కెలుదీర్చి నన్నుంగాపాడ
గదవె ॥ శ్రీ ॥

కామితార్ధదార్ధినై నీపదకమలసేవ వేమరుచేయుచుంటినామీాదదయ
రాదె యేమనివిన్నవింతు శ్యామసుందరాంగ॥ శ్రీ॥

గోపికాసతీమణులు నీపై బ్రేమన్నిప్రాపుగాంచిరిగదె నాపైనెనరు
లేదె యేపగిదిఁ బ్రార్థింతునె యెంతనివిన్నవింతునె॥ శ్రీ॥

సేతురామదానుడ నిచేతఁజిక్కితినె నీతారకనామమునే స్మరియింపు
చును భూతాత్మసతతము బాగుగమంము రక్షింపవె। శ్రీకృ॥

9.) ఆనంద భైరవి — రూపకతాళము.

(పాహిశ్రీగిరిరాజసుతేకరుణాకలితపాదసరోజమునుసరామి తే) అనేమట్టు.

రక్షణమొకోరితి శ్రీకృష్ణ । శ్రితజనావన రాజిత చిద్విలాసానుభవ
మూర్తి ॥ ర ॥

లక్షీణకరుణాకటాక్ష వీక్షణమేనినుగోరితి ననుపముమహిమాన్విత
సదానందమూర్తి ॥ ర ॥

నీపద కమలయుగళము నా నిండుమనమున నిలిపియు భజన జేయు
చుంటినే నధికభక్తియుతుడనుగా నోపరమపావనమూర్తి యో పరమా
నందభావ రావేలసేతు రామదాసుడనె ననుబ్రోవగదె। రక్షణ॥

91. ఘరజు — ఆదితాళము.

(పాహిపాహిజగన్మోహనకృష్ణ) అనేమట్టు.

పాపవిమోచను ననుజేయగదె పరమపావనశ్రీకృష్ణ॥ పాప॥
నీపాటిదైవమునేగాననుగా నోపరంధామ శ్రీకృష్ణ॥ పాప॥
ఎన్నోపాపములేనుజేసితి నన్నియుక్షమియింపవె శ్రీకృష్ణ॥ పాప॥
నిన్నేనమ్మితి పన్నగబ్రోవవె సన్నుతచరితశ్రీకృష్ణ॥ పాప॥
ఓమహాత్మసేతురామదాసుడనె నామనవిఁగైకొనుము శ్రీకృష్ణ॥ పా

92. మాయామాళవగౌళ — ఆదితాళము.

(గంధముపుయ్యరుగ పన్నీరు) అనేమట్టు.

గోపాలబాలకృష్ణ మహానుభావ॥ గో॥

శ్రీపతిదయానిధే రేపు మాపనకను నీపావననామము నేనెప్పుడు
స్మరియింతు॥ గో॥

పెక్కుమారులునిన్ను నో సత్యాప్రియయెక్కువనీ పాదములనేభజి
యింతు చిక్కులుదీర్చి చేపట్టగదెదేవ ॥ గో॥

భవహర భాగ్యదాత పాండవపక్షపాత యవతారపురుషనీ యాశ్ర
యమెగోరినాడ భవదీయసేవ కైంకర్యపరుడను గావవె॥ గో॥

రక్షితసురానికర రాధామనోహర శిక్షితాసురకాండ సేతురామ
దాసుని రక్షింపగోరెదనీరజదళాయతాక్ష॥ గోపాల॥

93. తోడి - ఆదితాళము.

(కలకాలముమాద్రాక్ష కాకరకాయలుతిన్నచిలుక) అనేమట్టు.

రక్షింపుమానన్నుకృష్ణ రాక్షసహర॥ ర॥
పక్షీంద్రవాహన పాండుతనయావన॥ ర॥

మనసిజకోటిసుందర మహనీయగుణాగర కనకాంబరశోభిత కారు
ణ్యపారావార ॥ ర ॥

భజనపరాధముడ నేనుభక్తబాంధవ నిజభక్తమందార నీవేగతిగా
వంగనన్ను ॥ ర ॥

శ్రీచంద్రవంశోద్ధారక సేతురామావన నాచేతనేమిగాదు నాధా
ననుబ్రోవవె ॥ రక్షింపు॥

94. నవరసకన్నడ — రూపకతాళము.

(నినువిన నామదెందు నిలువదెహరిహరి) అనేమట్టు.

నీవేనాదైవమని నెరనమ్మియుంటిగదవె॥ నీ॥
కావగనాకొరులెవరుంగతి లేరుగదెకృష్ణ॥ నీ॥

నీ చరితం బనుదినము నేబఠించెద నాచేతనేది యగునునా ధన్న
న్గటాక్షింపవె॥ నీ॥

పరమభక్తిన్ని కైంకర్యపరుడనైతిని సరభసగతి నన్గావవె సరసమ
తినిశ్రీగోవింద॥ నీ॥

సేతురామదాసుడనీ సేవాపరుడ నా తాపత్రయముదీర్చి నన్నుర
క్షింపగదవె॥ నీవేనాదైవ॥

95. యదుకులకాంభోజి — ఏకతాళము.

(రామయ్య నామము సులభమురా) అనేమట్టు.

వదలనుగా నీపాదసేవనే॥ వ॥

వదలనీపాదసేవ వనజదళాయతాక్ష నిదురబోవను నేను నీవునన్ను దయ జూచువరకు॥ వ॥

నినెనమ్మితి నాపాలిదైవమౌనని కృష్ణ యనుమానమేమి యార్తజనావన దినదినము నీదుసేవ వినయమతి జేయుచుందు॥ వ॥

తరుగదు యేమాత్రము నాభక్తి కృష్ణ మురిపెమున నీనామ స్మరణ సెల్లప్పుడు మరపులేక జేయు మనుజుడనై యుంటి॥ వ॥

జరుపుము నీభజన కైంకర్యము నే కృష్ణ యరమరలేకను నేననఘ నీ కీర్తనశతకము జరుపుదు సేతురాముడ జాలమేలరక్షింపవె॥ వదల॥

96. కమాసు — ఆదితాళము.

(ఎందుకునిర్దయ యెవరున్నారురామ) అనేమట్టు

మందరగిరిధర మహానీయకృష్ణ॥ మం॥

సుందరదేవనాయందు నీదయరాదె॥ మం॥

పరమపావనపాతకవిరామహరపూజితపాదయాశ్రితుడరక్షింపవె॥ మం॥

నీపాదసేవకుండ నోపరంధామ యేపగిది నను బ్రోచెదో పరమేశ నినునమ్మినవాడ॥ మం॥

సేతురామదాసుడ జిక్కులంబడితి నేరీతినను గాపాడెదవో భూత దయాపర॥ మందర॥

97. బేగడ—ఖండగతి—ఏకతాళము.

(జయమంగళం జగన్నాథ) అనేమట్టు.

నినెగోల్చెద త్రిజగన్నుతకృష్ణ॥ ని॥

సనకాదిసన్నుత పాదపద్మ॥ ని॥

నిత్యానందమూర్తి నిర్మలస్వభావ సత్యాసతీప్రియ సర్వాంతర్యామివి॥ ని॥

భవదీయదివ్యపాద భక్తిపరుడన్న న్నెవరు రక్షింతురె యీవె నన్గావవలె॥ ని॥

శ్రితపాలనభావ సేతురామదాసుడ హితమతివెలయ నన్నేలు కొనవె దేవ॥ నిన॥

98. శ్రీరాగం — త్రిశ్రగతి — ఏకతాళము.

(దయాభరణ భయాహరణ దయాశీలబ్రోవుము) అనేమట్టు.

అమోఘముగు మహామహిమ మమరార్చితనీదెగ॥ అ॥

రమాపతి నీనామస్మరణము నేజేయుదు నమితంబగునా పాపము క్షమియించినఁ బ్రోవవె॥ అ॥

సతతమునీపాదసేవ స్వామినేజేయుదు నావెతలన్నియుడీర్పఁగ నీవె గదగతిదేవ నాకితరులెవరులేరుదిక్కు హితమతి నన్నాపాడవె। అ॥

కరుణాత్మనీభజనకైంకర్యపరుడనేనుబరగుదీక్షనేను నీపదకమలంబులక్కు మొక్కెద నరిపింఛాసన వంద్యయనుగ్రహించి యార్తిదీర్పవె॥ అ

క్షితిమర్దన నేబుట్టితి సేతురామదాసుడనే నతిదీనత్వమున నిన్నాశ్రయించుచున్నాడనె మతిహీనుడనైతిని మహాప్రభూరక్షింపవె ॥అ॥

కల్యాణి — త్రిశ్రగతి — ఏకతాళము

99(రామాగుణధామ రఘువంశజలధిసోమశ్రీరామా నామనవివినుమా) అనేమట్టు.

స్వామికృష్ణస్వామి యోపరమానందస్వామినామీదనీదయరాదేమి॥ స్వా

ఏమిసేయుదు నాకెవరు దిక్కు జనార్దన పామకుండ బాపినినాపాలిదైవమాకృష్ణ ॥స్వా॥

కాలయాపనంబేల జేసెదెదయానిధి పూలపూజజేసిమొక్కెద భుల్లసరోజాక్షబ్రోవవె ॥స్వా॥

సదయహృదయ నన్నుదయత జూడంగనేలనె సదమల గుణనీవునన్ సంరక్షింపవేమొక్కెద ॥స్వా॥

సేతురాముడనీయాతతిభక్తుండ దాసుడ జేతోమోదంబుతోడ జేతులెత్తి మొక్కెదనీకు ॥స్వామికృష్ణస్వామి॥

100 బేహాగ్ — ఆదితాళము.

(సభామంటపముజేరెను) అనేమట్టు

గోపాలచూడామణి ॥గో॥

గోవర్ధనోద్ధరగోపీమనోహరశ్రీ ॥గో॥

వాసవనుత పాదవాసుదేవ కృష్ణ నీసాటి దైవమేరు నిగమాంత వేద్యశ్రీ ॥ గో ॥

అనాథ రక్షకయాశ్రిత కల్పవల్లి సనకాది మునినుత సాక్షాత్కారిం కవెళ్రీ ॥ గో ॥

ఓమహాత్మ సేతురామ దాసునా కామితార్థమిచ్చి కరుణింపుగోవిందశ్రీ ॥గోపాలచూడామణి॥

మంగళహారతులు

101. సావేరి — ఆదితాళము

(మంగళంబనరె చెలులుస్వామికి) అనేమట్టు

మంగళంబనుచునునే బాడెద రాధామనోహరనీకు ॥ మం ॥

రంగద్వివిధప్రసూన శోభితముకు బంగరుపళ్లెర నివ్వాళులతో॥ మం॥

కృష్ణనీపదభక్తి నెందరొగృతార్థులైరని సేవింటిని విష్ణుహంకాసంభూతనూవిశ్వంభర నీరాజనమిదుగో॥ మం॥

నీసేవానిత్యకైంకర్యము నేనేమరకను జేయుదునె భాసమానమహిమాన్వితనన్నుఁ భవింపక పాలింపగదె॥ మం॥

ఆర్తజనావన నీనామసంకీర్తనంబున్నే నిరతమునాయార్తిదీర బాపు సేతురామదాసాశ్రితుడన్నఁ రక్షింపగదె॥ మంగళం॥

102. నాటకురంజి — రూపకతాళము.

(మంగళం సముపాంగను హితరంగనాథతె) అనేమట్టు.

శ్రీధరాచిదచిద్విలాస చిన్మయాకృతి మంగళమిదె॥ శ్రీ॥

సాధుజనావన నిరతిమాధవ ధరణీధరధర సాధితరిపో॥ శ్రీ॥

పరమపురుషపద్మనాభ పావనమూర్తి శ్రీకృష్ణ కురుకూ్రులబరిమార్పగ ధరధర్మము నిరవధిగాస్థిరమామొగ॥ శ్రీ॥

కలుషదూర కంజదళాక్షకాపురుష నృశంస పలువిధముల బ్రోవు తించెద సలలితమతి దిలకింపవె చలమేలె॥ శ్రీ॥

సేతురామదాసుడనె జేతోమోదము చెలగ జేతులెత్తియిచ్చెదహారతి భూతదయా ఖ్యాతి జేకొను బ్రీతిమొరయ॥ శ్రీ॥

103. కల్యాణి -- త్రిశగతి — ఏకతాళము.

(మంగళమునపాడరె సారంగనయనలార) అనేమట్టు.

హారతిగైకొనగదె మహానుభావ కృష్ణమారకోటిసుందర సుకుమార శరీరధీర। హా।

ఫుల్లసరోజాతనేత్ర పల్లవాధరవిచిత్ర సల్లలితసుగాత్రయయిన సాత్రాజితిగూడి మల్లెపూలపాన్పుపైనజల్లనిగాలి మెల్లనవీవనుల్లములర శయనించు నల్లనయ్యసికిదెజయ॥ హా॥

కేపుమాపువెంటనంటి గోపగోపికాగణంబు తాపసశరణ్యనీవె దైవమంచుబల్క స్త్రీపురుషులునీనామము స్థిరమతితోస్మరియించిన బాపములుదొలంగి కైవల్యపదవిపొందుదురంటివిజయ॥ హా॥

భూతిదయాపరనన్ బరిభూతివ్యథుగా జేయుగ సేతురామదాసుడ నీ సేవజేసిమొక్కెదన్ జేతస్ఫూర్తిం గృతార్థజేసి నన్నుగాపాడవె ప్రీతిమీరనిచ్చితినా చేతులెత్తియిదుగోమంగళ॥ హారతి॥

104. మారువ — ఆదితాళము.

(రంగనాథు పట్టంపురాణి నీరాజనమిదెకొమ్ము) అనేమట్టు.

రక్షితపాండుతనూజ మహాత్మ నీరాజనమిదె గైకొనుమకృష్ణ ॥ ర॥

శిక్షితదుర్జన సంఘాయతక్షణ దయాసాంద్రకృష్ణ ॥ ర ॥

నీరదనీరశరీరదేవయో నిగమాంతవేద్య వారిజాక్షిశ్రీసత్యావల్లభ గోకులతిలకకృష్ణ ॥ర॥

సాధుజనావన సద్గుణగణధామ సర్వజ్ఞమూర్తిశ్రీధర లోకనాథ మాధవగోపీనాధాకృష్ణ ॥ర॥

సేతురామావన శ్రీవేణుగోపాల శ్రీతరక్షణశీల నీతారక నామ మే నెప్పుడుస్మరియింతుకృష్ణ ।రక్షిత।

105 ధన్యాసి — ఆదితాళము

(విజయగోపాలతేమంగళం) అనేమట్టు.

వేణుగోపాలతేమంగళం లోకవిఖ్యాతకీర్తితేమంగళం ।వే।

అణురేణుపరిపూర్ణ యాదిత్యపూజ్యపాద యంభోరుహాక్షశ్రీకృష్ణ ఫణిపతిశాయి ఫాలలోచనవంద్య పరమపురుషతేమంగళం ॥వే॥

నందనందనగోవింద జనార్దన మందహాస సుందరముఖపద్మ [illegible]
గోపీసుందరినాథ పరమానంద భావ తేమంగళం । వే।
శ్రీరుక్మిణీశ సేతురామావన శ్రీగోపీసతీలీల చిద్విలాస మేరుమందర
ధీరాధారుణీభారహర కారుణ్యసాగర తే మంగళం॥ వేణు।

106. షణ్ముఖప్రియ — ఏకతాళము.

(భజేభజే గజేంద్రపాలధన్యసంగరా) అనేమట్టు.

మహాత్మ వేణుగోపబాల మహితమంగళం॥ మ।
సహస్రనామపూజిత ప్రభావమంగళం। మ॥
నమోస్తుకృష్ణ రుక్మిణీశ నాథమంగళం ప్రమోదితామరేంద్రపూజ్య
పాదమంగళం॥ మ॥
నీలకుటిలకుంతల ధర నిత్యమంగళం బాలగోపవేష మాంపాహి
మంగళం। మ।
భూతదయాపరిపూర్ణ విఖ్యాతమంగళం సేతురామదాసావన శ్రీశ
మంగళం॥ మహాత్మ॥

లాలిపాటలు

107. సురటి — ఏకతాళము.

(రంభాదిసురటివిసర నారదుడు సంభ్రమునవీణమీట) అనేమట్టు.

దీనజనసంరక్షక యదువంశ దివ్య మంగళవిగ్రహ సూనశరుగన్న
తండ్రి సుఖముగా సుషుప్తినొందులాలి। దీ॥
రజనికరబింబానన వికసితరాజీవ దళలోచన నిజభక్త ముక్తిదాత
సుదర్శన నిర్జితారాతిలాలి। దీ।
దుష్టులనుసంహరించి భూదేవి కష్టమును దెగటార్చియు శిష్టపాలన
ము జేయ బుట్టినకృష్ణావతారలాలి। దీ॥
గోపాలచూడామణి గోవిందగోవర్ధనోద్ధారక గోపికాగణనాయక
శ్రీహరిగోపాలకృష్ణలాలి॥ దీ।
శ్రితరక్షణాంతరంగ శ్రీకృష్ణసేతురాముండే నన్నుహితమతిం గాపా
డనిక సేవింతు బతితపావనుడ లాలి। దీనజన।